లక్ష్యం సమస్య మీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా నిలగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు" తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవీ కి జిల్లావారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:198 మంగళవారం 9-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

### ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని

## కలిసిన వైవీ సుబ్బారెడ్డి



**(న్యూఢిల్లీ, నుంచి):**
ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యరథి సీపీ రాధాకృష్ణన్‌ను వైయస్ఆర్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి కలిశారు. ఈరోజు(ఆదివారం, సెప్టెంబర్ 7వ తేదీ) సీపీ రాధాకృష్ణన్‌తో వైబీ సుబ్బారెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానం మేరకు ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను కలిశారు సుబ్బారెడ్డి.తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 11 మంది వైయస్ఆర్‌సీపీ ఎంపీలు అనుకూలంగా ఓటేస్తున్నట్లు రాధాకృష్ణన్‌కు సుబ్బారెడ్డి వెల్లడించారు. తనకు మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు రాధాకృష్ణన్. రాజ్యాంగ పదవులను ఏకగ్రీవం చేయాలన్నది వైయస్ జగన్ అభిమతమని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి సంఖ్యా బలం లేకున్నా పోటీ చేస్తున్నారని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంచితే, ఉపరాష్ట్రపతి ఎన్నికలో భాగంగా సోమవారం, సెప్టెంబర్ 8వ తేదీ ఒంటి గంటకు సుబ్బారెడ్డి నివాసంలో వైయస్ఆర్‌సీపీ ఎంపీలకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు.

### కేంద్రం

## గుడ్ న్యూస్..



**(న్యూఢిల్లీ, నుంచి):**
కేంద్రం దేశవ్యాప్తంగా రహదారుల విస్తరణకు కృషి చేస్తుంది. జాతీయ రహదారుల పైన కూడా ట్రాఫిక్ రద్దీ పెరిగిన నేపథ్యంలో, ఈ పెరిగిన ట్రాఫిక్ రద్దీని నివారించటం కోసం కేంద్ర ప్రభుత్వం దాదాపు 34 కొత్త యాక్సెస్ కంట్రోల్డ్ రింగ్ రోడ్ల అభివృద్ధిని చేపట్టేందుకు సిద్ధం అయింది.కేంద్రం మరో కొత్త నిర్ణయం రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ గంటకు 100 నుండి 120 కిలోమీటర్లు వేగంతో ప్రయాణించేలా రింగ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి సంకల్పించి దీనికి సంబంధించి రోడ్ మ్యాప్ లను యాక్సెస్ కంట్రోల్డ్ రింగ్ రోడ్ లను అభివృద్ధి చేసే రాష్ట్రాలతో పంచుకుంది. ముఖ్యంగా మెట్రో నగరాలతో పాటు పట్టణ ప్రాంతాలలో జాతీయ రహదారుల పైన రద్దీని తగ్గించే లక్ష్యంతో నిర్ణయం తీసుకుంది

## నేడు ఉపరాష్ట్రపతి ఎన్నిక..



**(న్యూఢిల్లీ, నుంచి):**
ఉపరాష్ట్రపతి ఎన్నిక కు సర్వం సిద్ధం . నేడు (మంగళవారం) జరిగే ఎన్నికల్లో పార్లమెంటు ఉభయసభల సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్న సంగతి విదితమే . తమ తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ 2 కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచన చేయాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయించారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరిస్తుంది. రాత్రికి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే వారికి విందు ఇవ్వనున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు లెక్కించి ఫలితం ప్రకటిస్తారు.

### తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు

## అన్నామలైతో మంత్రి నారా లోకేశ్ భేటీ

**(తమిళనాడు నుంచి)**
ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలైతో సోమవారం నాడు భేటీ అయ్యారు. కోయంబత్తూరులో వీరిద్దరి మధ్య ఈ మర్యాదపూర్వక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అన్నామలైకి లోకేశ్ వివరించారు.కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండటం వల్ల (డబుల్ ఇంజన్ సర్కార్) ఏపీ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల పనితీరును, వాటి ద్వారా ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని ఆయన తెలియజేశారు.ముఖ్యంగా విద్యారంగంలో తాము అమలు చేస్తున్న సంస్కరణలు, కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని లోకేశ్ తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా చూడాలని, ఇక్కడి పాలనను పరిశీలించాలని అన్నామలైని



ఆయన రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించారు.

## భారత్ ఎవరికీ

## సారీ చెప్పదు..



**(న్యూఢిల్లీ, నుంచి):**
భారత్, అమెరికాల మధ్య బంధం చాలా ప్రత్యేకమైందంటూ ప్రధాని మోదీ ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తడం, ఆ వెంటనే ట్రంప్ భావాలు, ఇరుదేశాల సంబంధాలపై ఆయన సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నానని ప్రధాని మోదీ స్పందించడంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కొత్త స్వరాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అయితే ట్రంప్ చేసిన అవమానాలను అంత తేలికగా మరిచిపోలేమని అన్నారు. ప్రధాని త్వరగానే స్పందించినప్పటికీ ఇరు ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన మరమ్మతులు చాలా మిగిలే ఉన్నాయని పేర్కొన్నారు'ప్రధాని చాలా వేగంగా స్పందించారు, విదేశాంగ మంత్రి కూడా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యమనే ప్రాథమిక సంబంధం ప్రాధాన్యతను బలంగా చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. మనం ఇవ్వాల్సిన ముఖ్య సందేశం కూడా అదే. ఇరువైపులా ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు పరిష్కరించుకోవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. ట్రంప్ మారిన స్వరాన్ని స్వాగతిస్తున్నా. అయితే భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలానే ఉన్నాయి. అందువల్ల అంత త్వరగా వారు క్షమించలేరు. ఈ పరిణామాలను అధిగమించాల్సి ఉంటుంది' అని శశిథరూర్ అన్నారు

## ఆంధ్రప్రదేశ్ లో

### 11 మంది ఐఏఎస్ ల బదిలీ..



**అమరావతి (లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ లో కూటమి సర్కార్ ఇవాళ పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని వారు పనిచేస్తున్న స్థానాల నుంచి బదిలీ చేసింది. మొత్తం 11 మంది ఐఏఎస్ లను ఇలా బదిలీ చేసింది. వీరిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో, గవర్నర్ కార్యదర్శితో పాటు పలు శాఖల కార్యదర్శులు కూడా ఉన్నారు. గత కొంతకాలంగా ఐఏఎస్ ల బదిలీలపై కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. ప్రస్తుతానికి 11 మందిని మాత్రమే బదిలీ చేసింది సోమవారం నాడు ప్రభుత్వం బదిలీ చేసిన ఐఏఎస్ అధికారుల్లో సుదీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న వారితో పాటు పలువురు రెగ్యులర్ అధికారులు కూడా ఉన్నారు.

### లక్ష్యం చమత్ "కారం"



ట్రంప్ : రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆపింది నేనే!..
ఇండియా పాకిస్తాన్ యుద్ధం ఆపింది నేనే!
మొత్తం ఏడు దేశాల యుద్ధం ఆపింది నేనే!
కేఏ పాల్ : మరేంటి! ఆపు....నీ ఎటకారం!
ప్రపంచంలో ఏ దేశంలో అయినా
యుద్ధం ఆపేది నేనే!! కేఏ పాల్

## అన్నదాతలపై

## వైసీపీది మొసలి కన్నీరు..

- యూరియా కొరత లేకున్నా రైతుల్లో వైసీపీ భయాందోళనలు సృష్టిస్తోంది
- యూరియా 7 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు అందజేస్తున్నాం
- వ్యవసాయాన్ని నాశనం చేసిన జగన్ నేడు అన్నదాత పోరుతో కొత్త డ్రామా
- దమ్ముంటే వ్యవసాయం, ఇరిగేషన్ అంశాలపై చర్చకు వైసీపీ సిద్ధమా?
- కూటమికి మంచి పేరు వస్తుందనే ప్రతి విషయంలో వైసీపీ విష ప్రచారం
- మామిడి, పొగాకు, కోకో, ఉల్లికి మద్దతు ధర కల్పించాం
- గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



2లో

**మంగళగిరి (లక్ష్యం న్యూస్)**
కూటమి ప్రభుత్వం విజయవంతగా పాలన సాగిస్తూ... ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసిందని గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనలలో ప్రజా సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశాం. రేపు 10న అనంతపురంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాం. రాష్ట్ర ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయం ఇతర అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, సంక్షేమాలు అమలు చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని, వైసీపీ ఫేక్ ప్రచారానికి తెర లేపింది. ప్రజల్లో ఆందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం జగన్ రెడ్డి దిగజారుడు తననానికి నిదర్శనం. సమస్యలు ఉంటే పప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ప్రజలు మిమ్మల్ని గుర్తిస్తారు. కానీ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా తప్పుడు పత్రికతో తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తూ ప్రజల్లో భయాందోళనలకు గురిచేస్తూ దిగజారిపోతున్నారు. ప్రతి ఏటా రైతులకు యూరియా అందజేడయం, సాగునీటి సరఫరా, వంటివి చేయడం ప్రభుత్వ పని. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కాలువ పనులైనా చేశారా? ఒక్క ప్రాజెక్ట్ ను అయినా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించారా? ఇవేం చేయకుండా రైతులను నట్టేట ముంచి నేడు కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. హంద్రీనీవా తో కూటమి ప్రభుత్వ పాలనలో ఆయకట్టు విస్తీర్ణం పెరిగింది. ఒక్క రూపాయి కూడా హంద్రీనీవా కోసం జగన్ ఖర్చు చేయలేదు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ద్వారా మేలు జరిగిన విషయం వాస్తవం.

**యూరియా కొరత అంటూ వైసీపీ తప్పుడు ప్రచారం:**
జగన్ తన హయాంలో 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే తీసుకొచ్చారు. మేం 7 లక్షల యూరియా అందుబాటులో ఉంచాం. లేనిది ఉన్నట్టు చూపించి రైతుల్లో భయాందోళనలు సృష్టించి క్రృతిమ కొరత తెస్తున్నారు. 2025 ఆగస్టుకే 5,69,712 టన్నులు రైతులకు సరఫరా చేసేశాం. ప్రస్తుతం 94,482 వేల టన్నులు సరఫరా చేశాం. ఈ నెలలో 10 లోపు మరో 40 వేల మెట్రిక్ టన్నులతో కలిపి 7 లక్షల టన్నులు యూరియా సరఫరా చేస్తున్నాం. వైసీపీ విధానమే ఫేక్ ప్రచారం చేయడం. రైతుల పట్ల అత్యంత బాధ్యతగా ప్రభుత్వం పనిచేస్తుంది. పోలవరం ప్రాజెక్ట్ ను జగన్ రెడ్డి సర్వనాశనం చేస్తే... ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తి చేస్తామో చెప్పలేమని వైసీపీ నాయకులే చెబితే... 2027 కి పోలవరం పూర్తి చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారు.

**ధాన్యం సొమ్ము 24 గంటల్లో జమ చేస్తున్నాం:**
ధాన్యం ప్రతి గింజా మేమే కొంటామని చెప్పిన జగన్ రెడ్డి... అరకొరగా కొనుగోలు చేసి, ధాన్యం సొమ్మును మూడు నెలల తర్వాత కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. జగన్ రెడ్డి రైతుల ధాన్యం సొమ్ము రూ.1,624 కోట్లు ఎగొట్టింది.

## వైఎస్ రాజారెడ్డి

## పొలిటికల్ ఎంట్రీ..!



**కర్నూలు ,(లక్ష్యం న్యూస్)**
వైఎస్ కుటుంబం నుంచి 3 రాజకీయ ప్రవేశంపై గత కొంతకాలంగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి కచ్చితంగా రాజకీయాల్లోకి వస్తాడని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ప్రకటన చేశారు. సరైన సమయం వచ్చినప్పుడు రాజారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో అడుగుపెడతాడని ఆమె ప్రకటించారు. ఈ ప్రకటనతో ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది.సోమవారం నాడు తన తల్లి షర్మిలతో కలిసి రాజారెడ్డి కర్నూలు పర్యటనకు వెళ్లారు. పర్యటనకు ముందు హైదరాబాద్‌లోని నివాసంలో అమ్మమ్మ విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కర్నూలు చేరుకుని, ఉల్లి మార్కెట్‌లో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే విలేకరులతో మాట్లాడుతూ షర్మిల తన కుమారుడి రాజకీయ అరంగేట్రంపై అధికారిక ప్రకటన చేశారు.ఇటీవల దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పులివెందులలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద జరిగిన నివాళి కార్యక్రమంలో రాజారెడ్డి తన తల్లి షర్మిల పక్కనే కూర్చోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. అప్పటి నుంచి ఆయన రాజకీయ ప్రవేశంపై జోరుగా ప్రచారం సాగుతోంది. తాజాగా కర్నూలు పర్యటనలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొనడం, షర్మిల దీనిపై స్పష్టత ఇవ్వడంతో ఆ ఊహాగానాలకు తెరపడినట్లయింది.వైఎస్ రాజారెడ్డి అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు. గతేడాది చట్నీస్ వ్యవస్థాపకుడు ప్రసాద్ అట్లూరి మనవరాలు ప్రియా అట్లూరిని ఆయన వివాహం చేసుకున్నారు.

## తాడేపల్లి ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద
# సీపీఐ, రైతు సంఘాల ఆందోళన ...

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కామెంట్స్..




**మంగళగిరి సెప్టెంబర్ 08 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరువుల కొరతకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలి .ఎరువులు కొరత ఎక్కువై రైతాంగం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు .ఎరువుల కొరత లేదు అంటూ కూటమి నేతల దుష్ప్రచారం చేసుకుంటున్నారు .ఇది చాలా దారుణం ఏసీ రూములలో కూర్చొని ప్రచారాలు చేయొద్దు,రైతుల వద్దకు వచ్చి చూడండి కొరత ఉందో లేదో చెపుతారు .ప్రభుత్వ ప్రతినిధి బంధాన్ని గుంటూరు జిల్లాలో, రాయలసీమ పంపించండి సమస్య ఉందో లేదో తెలుస్తుంది.రైతు లేనిదే రాజ్యం లేదని ఎన్నికలముందు చెప్పి ఆచరణలో విత్తనాలు కల్తీ, ఎరువులు కల్తీ దళారుల చేతుల మోసపోవటం వంటి అనేక సమస్యలతో రైతులు బాధ పడుతుంటే యూరియా ధరలు పెంచి బ్లాక్ లో అమ్ముకుంటూ ఇతర ఎరువులు తీసుకుంటే యూరియా ఇస్తామని దుర్మార్గ పద్ధతులలో అనేక రకాల సొసైటీలు వ్యహరిస్తున్నాయి .టూరిజం కంటే వ్యవసాయ రంగం గొప్ప దని సీఎం చంద్రబాబు గుర్తించాలి .రైతు కంట కన్నీరు పెట్టించడం మంచిది కాదు ,రాయలసీమలో ఉల్లి రైతుల ఆత్మహత్యల పరంపర రోజులు కొనసాగుతూ ఉంది .వెంటనే యూరియా కొరతపై గాని ఉల్లి రైతుల సమస్య పై గాని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ప్రభుత్వం కార్యాలయాలను స్తంభింప చేస్తాం.

# తినుబండారాల దుకాణాలను పరిశీలించిన మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి




**తెనాలి సెప్టెంబర్08(లక్ష్యంన్యూస్)**

పట్టణంలోని మారీసుపేట, శివాజీ చౌక్ తదితర ప్రాంతాలలో తినుబండారాలు విక్రయించే దుకాణాలను సోమవారం సాయంత్రం మునిసిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు పరిశీలించారు. తినుబండారాలు తయారు చేసే పిండి నూనె తదితర వస్తువులపై మూతలు ఉంచాలని దుకాణదారులను హెచ్చరించారు. తినుబండారాలపై ఈగల వాడకుండా అప్పటికప్పుడు ఫాలితిన్ షీట్ ను వాటిపై వేయించారు. దుకాణాల వద్ద శుభ్రతను పాటించకపోతే జరిమానాలు విధించడం జరుగుతుందని, దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈగలు వాలిన తినుబండారాలను ప్రజలు తినడం వల్ల అనారోగ్యం పాలవుతారని ప్రజలు కూడా విషయాన్ని గమనించి జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు.

# కష్టజీవుల పక్షాన 'అన్నదాత పోరు'

– రేపు తెనాలి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించేందుకు రైతులు తరలిరావాలి



**మంగళగిరి సెప్టెంబర్ 08 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఉదయం 8.30 గంటలకు "తెనాలి రామలింగేశ్వరరావు పేట %ూా%1 కన్వెన్షన్ హాల్" చేరుకోవాలిమంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి సూచన...యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను అందజేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో తెనాలిలో చేపట్టనున్న 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి కోరారు.యూరియా కొరతతో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులపై మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సోమవారం తాడేపల్లి జాతీయ రహదారి వద్ద ఉన్న డివిఆర్ కార్యాలయం కి చేరుకున్నారు.

## మంగళగిరి పట్టణం 27వ వార్డులో
# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేసిన పోతినేని శ్రీనివాసరావు



**మంగళగిరి సెప్టెంబర్ 08 (లక్ష్యం న్యూస్ ప్రతినిధి )**

రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను వినియోగంలోకి తీసుకువచ్చిందని గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవరం మంగళగిరి పట్టణంలోని 27వ వార్డులో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారి స్మార్ట్ రేషన్ కార్డు విధానాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఈ స్మార్ట్ కార్డులతో రాష్ట్రంలో ఎక్కడైన రేషన్ సరుకులు తీసుకోవచ్చని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 27 వ వార్డు అధ్యక్షులు పందేటి మణికంఠ,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మ,పందేటి తిరుపతయ్య,రాయపాటి విజయ్ కుమార్,నక్క బాల కోటేశ్వరరావు,పఠాన్ రియాజ్ ఖాన్,గజ్జల వెంకటరమణ, కటకంకల్యాణ చక్రవర్తి, నందూరి పురుషోత్తం,చింత క్రింది వెంకటేశ్వరరావు, పాగోలు ప్రకాష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# వ్యక్తిగత మరుగుదొడ్లుకు రూ.15 వేలు సబ్సిడీ : మాచర్ల మున్సిపల్ కమీషనర్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచర్ల పురపాలక సంఘ పరిధిలో స్వంత గృహము కలిగి ఉండి వ్యక్తిగత మరుగు దొడ్లు లేని వారు, మరుగు దొడ్లు నిర్మించుకొనుటకు లబ్దిదారులకు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా రూ. 15 వేలు సబ్సిడీగా అందిస్తామని మున్సిపల్ కమీషనర్ డి. వేణుబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ షేర్ రూ.4,000/- , స్టేట్ గవర్నమెంట్ షేర్ రూ,2,667/- పురపాలక సంఘ షేర్ రూ.8,333/- లు వెరసి మోతము రూ.15,000/- సబ్సిడీ గా మంజూరు చేయటం జరుగుతుందని, అందుకు ఆసక్తిగలవారు మీ పరిధిలో గల వార్డు సచివాలయం నందు మౌళిక సదుపాయముల కార్యదర్శి (ఎమినిటీస్ సెక్రటరి) వారిని సంప్రదించి, సంబంధిత ధరఖాస్తు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ మొదలగు పత్రములను ఈనెల 17వ తేదీలోపు అందివ్వాలని కమీషన్ వేణుబాబు సూచించారు.

# అన్నదాతలపై వైసీపీది మొసలి కన్నీరు..

**(మొదటిపేజీ తరువాయి )**

ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నా కూడా రూ.1624 కోట్లు ఒక్క నెలలో మొత్తం రైతులకు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానిది. 42 లక్షల టన్నుల ధాన్యం మీరు కొంటే... 68 లక్షల టన్నుల ధాన్యం కొని 24 గంటల్లో డబ్బులను రైతులకు చెల్లించాం. అది చంద్రబాబు ప్రభుత్వం గొప్పతనం. 15 నెలల్లో రూ.18,000 కోట్లు రైతులు పండించిన పంటలకు చెల్లించాం. ఐదేళ్ల పాలనలో మామిడి, పొగాకు, కో కో రైతులకు సంబంధించి ధరలు లేకపోతే ఎప్పుడైనా కొన్నారా? ఉల్లి పంటలకు వైసీపీ హయాంలో ధర కూడా ప్రకటించలేదు. రూ.1200 తో కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది. రపా రపా నరికేస్తాం, అడ్డొస్తే తొక్కేస్తామని రైతుల పేరుతో వైసీపీ నాయకులు డ్రామాలు ఆడారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర అందించాం. బ్లాక్ బెర్రి కంపెనీ ధర కల్పించలేమని ముఖం చాటేస్తే రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కోకూ పంట రకాలను బట్టి రూ.12 వేలకు, రూ.9 వేలకు, రూ.6 వేలకు కొన్న ప్రభుత్వం మాది. రైతు సమస్యలపై వైసీపీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారు. రైతులకు ఉపయోగపడే పనిముట్లు కూడా అందించలేదు, రాయలసీమ బిడ్డను అని చెప్పుకునే జగన్ రెడ్డి డ్రిప్ ఇరిగేషన్ ను రద్దు చేశాడు. రాయలసీమ రైతులను నిండా ముంచాడు. చంద్రబాబు ప్రభుత్వం 90 శాతం సబ్సిడితో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేశాం. 2024–29లో సాగునీటి రంగానికి లక్షన్నర కోట్లు ఖర్చు: నీటిపారుదల రంగానికి మేం రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తే... మీరు కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. డ్రైయిన్లు, ఇతర నీటి ప్రాజెక్టులకు ఎందుకు ఖర్చు చేయలేకపోయారు. 2024 –29 సాగునీటి రంగానికి లక్ష నుంచి లక్షన్నర కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పులివెందులలో ఒక చెరువు ఉంది. ఆ చెరువు నింపితే మొత్తం పులివెందులల్లో రైతులు బాగుపడతారు. అది జరగాలంటే హంద్రీనీవా ద్వారా నీరు రావాలి. అది చేసేందుకు కూడా జగన్ రెడ్డి మనసు రాలేదు. రైతు సమస్యలపై జగన్ రెడ్డి సమీక్ష చేసిన రోజు ఒక్కటి లేదు. కానీ ఈ రోజు వ్యవసాయం, సాగునీటి రంగాలపై సీఎం చంద్రబాబు రివ్యూ చేస్తూ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులకు కావాల్సిన ఎరువులన్ని అందుబాటులో ఉన్నాయి. మీరు రూ.7,500 ఇస్తే కేంద్రంతో కలిపి మేం రూ.20 వేలు ఇస్తున్నాం. కౌలు రైతులకు రైతు భరోసా ఇచ్చారా? కేంద్రం కౌలు రైతులకు ఇవ్వకపోయినా కూటమి ప్రభుత్వం భారం పడినా కౌలు రైతులు బాగుండాలని రూ.20 వేలు ఇచ్చే కార్యక్రమం చేస్తుంది. రైతు సమస్యను పరిష్కరించడం మాకు అత్యంత ప్రధాన్యమైన అంశం. ఏ ఇన్ ఛార్జ్ మంత్రి జిల్లాల్లో పర్యటనలకు వెళ్లినా రైతుల సమస్యలపై దృష్టి పెట్టండి. ప్రభుత్వం దృష్టికి, నా దృష్టికి తీసుకురండని సీఎం చంద్రబాబు మాకు చెప్పారు.

### వైసీపీ దమ్ముంటే చర్చకు రావాలి:

రైతులు క్యూలో నిలబడాల్సిన పరిస్థితి తీసుకొచ్చింది వైసీపీనే. దాదాపు 1500 టన్నులు బ్లాక్ మార్కెట్ లో అమ్మేశారు. రైతులు యూరియాపై భయపడాల్సిన అవసరం లేదు. దమ్ముంటే రైతు సమస్యలపై చర్చకు వైసీపీ రావాలి. మీరు ఎంత యూరియా రైతులకు ఇచ్చారు, వ్యవసాయం, ఇరిగేషన్ కోసం మీరు ఏం చేశారో చర్చించేందుకు వైసీపీ నాయకులు సిద్ధా? మేం సిద్ధంగా ఉన్నాం. కేవలం విష ప్రచారం చేయడమే పనిగా వైసీపీ ఉంది. ఎవరినైనా విడుదల చేయాలన్న, శిక్ష వేయాలన్న అది కోర్టు రూల్స్ ప్రకారం ఉంటుంది. సీనియర్ ఐఏఎస్ అధికారులు, సీరియర్ రాజకీయ నాయకులు జైల్లో అరుపులు చూస్తే అంతా విచిత్రంగా ఉంది. సమాజంలో ఒక భయాందోళన సృష్టించి రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేయడం వైసీపీ దిగజారుడు తనానికి నిదర్శనం.

## నూజివీడు ఆర్జెయుకెటి ప్రొఫెసర్ గోపాలరాజు గారిపై ఎం.టెక్ విద్యార్థి వినయ్ పురుషోత్తం దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

**మంగళగిరి సెప్టెంబర్ 08 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఎం.టెక్ (ట్రాన్స్ పోర్ట్) ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి వినయ్ కి ఫస్ట్ సెమిస్టర్ లో సరిపడినంత హాజరు లేని కారణంగా.. నిబంధనల మేరకే అతడిని ప్రాక్టికల్ పరీక్షలకు అనుమతించలేదు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో గురువులది కీలక స్థానం. విద్యార్థి జీవితాన్ని పాడుచేయాలని ఏ అధ్యాపకుడు భావించరు. ప్రస్తుతం నూజివీడు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాలరాజు గారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ప్రొఫెసర్ పై దాడికి పాల్పడిన వినయ్ పై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకోవడం జరిగింది. విద్యార్థుల్లో క్రమశిక్షణ లేమి, హింసాప్రవృత్తిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. ... నారా లోకేష్,



రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి.

# పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలని

## దళిత బహుజన ప్రజా సంఘాలు విజ్ఞప్తి

**మాచర్ల : సెప్టెంబర్ 08 సోమవారం (లక్ష్యం న్యూస్)**

పల్నాడు జిల్లాకు నవయుగ కవి చక్రవర్తి మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలని రాజాపగలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సోమవారం ఉదయం 11 గంటలకుదళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలోపల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని మహాకవి గుర్రం జాషువా గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని జోహార్ గుర్రం జాషువా సాగిస్తాం ఆశయాలను అంటూ నినాదాలు చేసి అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి మాచర్ల తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తహశీల్దార్ వారికి పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువా పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రాగడ్డ పాడులో జన్మించారని మహాకవి గుర్రం జాషువా ఆధునిక తెలుగు కవులలో ఒకరని తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను,ఔనత్యాన్ని దేశానికి చాటిచెప్పిన మహాకవి గుర్రం జాషువా అని తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని తన కవిత్వం రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పినటువంటి మహాకవి గుర్రం జాషువా అని అలాంటి మహాకవి గుర్రం జాషువా పేరును పల్నాడు జిల్లాకు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాన్ని తాసిల్దార్ వారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ హెూంమంత్రి వంగలపూడి అనిత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు దృష్టికి






తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, జాతీయ బహు కళాకారుల సంఘం వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు జెట్టిపాలెం వెంకటేష్ జాంబవంతు రాజు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, పల్నాడు జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు వట్టపు మరియదాసు, టిడిపి మాచర్ల ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ కడియం అన్నారావు, పశువేముల గ్రామ సర్పంచ్ కర్ర చిన రంగయ్య, ఎం సిపిఐ యు డివిజన్ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు, జగ్జీవన్ రామ్ చర్మకారుల సంఘం మాచర్ల నియోజకవర్గం నాయకులు కందుల రవికుమార్,అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపకులు షేక్ పాషావలి పలు దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పద్మభూషణ్ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొంది పలు రచనలు రసించి కవి కోకిల కవిత కవితా విశారద గబ్బిలం పిరదోసి అనేక రచనలు రచించి ప్రజలను చైతన్య పరిచిన మహాకవి గుర్రం జాషువా పేరును పల్నాడు జిల్లాకు పెట్టాలని
రచయితగా కవిగా సాహితికారుడుగా ఆయన అందించిన సేవలు అభినందనీయమని, జిల్లాల పేర్లు చేర్పులు మార్పుల్లో భాగంగా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు నామకరణం చేసే విధంగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ లావు కృష్ణదేవరాయులు నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని ఏడు మంది శాసనసభ్యులు వారు ఈ విషయంలో చొరవ తీసుకొని పల్నాడు జిల్లాకు జాషువా పేరును పెట్టే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

**మాచర్ల తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు ఇచ్చిన విజ్ఞాపన పత్రాన్ని వారి డిమాండ్స్ మరియు పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని తెలియజేసిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ,హెూం మంత్రి వంగలపూడి అనిత, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ,పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు దృష్టికి దళిత ప్రజా సంఘాలు ఇచ్చిన విజ్ఞాపన పత్రాన్ని పంపిస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో జై భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు నాగేండ్ల వెంకటనారాయణ, బీఎస్పీ నాయకుడు మాచర్ల రామారావు, సిహెచ్ గురవయ్య, వి.చెన్నకేశవర్లు తదితరులు పాల్గొన్నారు.

## 15 నెలల్లో చంద్రబాబు కనివినీ ఎరుగని
# సంక్షేమం అందించారు : ప్రత్తిపాటి

- 15 ఏళ్లు ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంటే జరిగే మేలు ప్రజలకు వివరించండి.
- జగన్, వైసీపీ అసత్యప్రచారాన్ని తిప్పికొట్టి, పథకాలపై విస్తృత ప్రచారం చేయండి
- ఉరవకొండ పార్టీ శ్రేణులకు మాజీమంత్రి ప్రత్తిపాటి మార్గనిర్దేశం

**చిలకలూరిపేట సెప్టెంబర్ 8(లక్ష్యంన్యూస్)**

కష్టనష్టాలు అధిగమించి, సవాళ్లు... సంక్షోభాలను అవకాశాలుగా మలిచి ప్రజలకోసం ఏ ముఖ్యమంత్రికీ సాధ్యంకానన్ని సంక్షేమపథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 'సూపర్ సిక్స్ %–% సూపర్ హిట్' విజయోత్సవ సభ నిర్వహణలో భాగంగా టీడీపీ అధిష్టానం ఆదేశాలమేరకు ప్రత్తిపాటి సోమవారం ఉరవకొండ నియోజకవర్గ శ్రేణులతో సమావేశమయ్యారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి స్థానిక పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తల అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్న అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. 15నెలల పాలనలో కూటమిప్రభుత్వం కనివినీ ఎరుగని రీతిలో ప్రజలకు సుపరిపాలన అందించిందన్న ప్రత్తిపాటి... మరో 15 ఏళ్లపాటు మనప్రభుత్వం అధికారంలో ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకమై పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. కూటమిప్రభుత్వమే 15 ఏళు అధికారంలో ఉండాలని, అప్పుడే రాష్ట్రం దేశం గర్వించే స్థాయిలో అభివృద్ధి చెందుతుందంటున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యల్లోని వాస్తవాన్ని పార్టీ శ్రేణులు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు.ఐదేళ్లు ప్రజలకు ఏమీ చేయలేదు కాబట్టే.. వైసీపీ అవాస్తవాలు నమ్ముకుందిజగన్ పచ్చి అబద్ధాలకోరని, ఆయన.. వైసీపీ చేస్తున్న అసత్యప్రచారాన్ని ఎప్పటికప్పుడు టీడీపీ శ్రేణులు సమర్థంగా తిప్పికొట్టాలన్నారు. కేంద్రప్రభుత్వమిచ్చిన నిధుల్ని పక్కదారి పట్టించి, ఒక్క మెడికల్ కాలేజీకూడా సక్రమంగా పూర్తిచేయని జగన్, 17 కాలేజీలు కట్టించినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఇలా అన్ని విషయాల్లో జగన్..వైసీపీ దుష్ప్రచారాన్నే నమ్ముకున్నాయని,



ఐదేళ్లు ప్రజలకు ఏమీ చేయలేదు కాబట్టే ఆ పార్టీ అవాస్తవాలతో నెట్టుకొస్తోందన్నారు. తమ పాలనలో ప్రజలకు ఈ మంచి చేశాము..ఫలానా అభివృద్ధి చేశామని చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో, పనిచేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు.

# కూరగాయల మార్కెట్ కోసం దరఖాస్తు

**గుంటూరు (లక్ష్యం న్యూస్):**
గుంటూరు నగరంలో హోల్ సేల్ కూరగాయల మార్కెట్ కోసం దరఖాస్తు చేయకుండానే నగరపాలక సంస్థ నుండి అనుమతులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారం చేయడం సరికాదని, నిర్దేశిత విధానం ద్వారా మార్కెట్ ఏర్పాటు కోరుతూ అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే వేగంగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ కొల్లి శారద హోల్ సేల్ మార్కెట్ లో చట్ట ప్రకారం 25 ఏళ్ల కాల పరిమితి ముగిసిన 81 షాప్ లకు ప్రభుత్వ నిబంధనలు మేరకు రోస్టర్ పాటిస్తూ అదనపు కమిషనర్ నేతృత్వంలో 3 రోజులపాటు బహిరంగ వేలం నిర్వహించామన్నారు. గతంలో మార్కెట్ షాప్ ల నుండి ఏడాదికి జిఎంసికి రూ.81 లక్షలు ఆదాయం వచ్చేదని, ప్రస్తుతం వేలం ద్వారా రూ.6 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. బహిరంగ వేలానికి ముందే అప్పటికే అక్కడ వ్యాపారం చేస్తున్న వారితో పలు దఫాలు ప్రజా ప్రతినిధుల సమక్షంలో వేలం నిర్వహించాలని, సహకరించాలని కోరగా కొంత గడువు అడిగారని, గడువు ముగిసిన తర్వాత షాప్ లు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వగా కొందరు కోర్ట్ లో కేసులు దాఖలు చేశారన్నారు. గౌరవ హైకోర్ట్ కూడా కమిషనర్ తో చర్చించుకోవాలని, కమిషనర్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించి కేసులను డిస్పోజ్ చేయడం జరిగిందన్నారు. కాని కొందరి ప్రోద్బలంతో ఇప్పటి వరకు వ్యాపారాలు చేసిన వారు నిబంధనలకు విరుద్ధంగా, అనధికారికంగా జాతీయ రహదారి సర్వీస్ రోడ్ ని బ్లాక్ చేస్తూ, కనీసం ట్యాక్స్ కట్టని అన్నపూర్ణ కాంప్లెక్స్ ల్లో రైతులను మభ్యపెట్టి కూరగాయల వ్యాపారం చేస్తున్నారన్నారు. వారితో పలు దఫాలు చర్చించి, అనధికారిక మార్కెట్ నిర్వహణ చట్ట వ్యతిరేకమని, దరఖాస్తు చేసుకుంటే వేగంగా ఇతర శాఖల నుండి కూడా అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపినామ కనీసం దరఖాస్తు చేయకుండా జిఎంసి అనుమతులు ఇవ్వడం లేదని అసత్య ప్రచారం చేయడం దురదృష్టవకరమని అన్నారు. అసత్య ప్రచారాలు చేసే వారి గత వ్యాపార కాలం చేసిన విధానంపై విచారణ చేస్తే వారు జిఎంసికి చెల్లించే అద్దె కన్నా 3 రెట్లు అదనం అద్దె తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా సబ్ లీజులకు ఇస్తున్నారని, అలాగే షాప్ ల ముందు ఫ్లాట్ ఫారం కూడా రోజుకి ఆకుకూరలు, కూరగాయల విక్రయదారులకు రూ.8 వందలకు రిటైల్ అమ్మకాలకు ఇస్తున్నాని తెలిసిందన్నారు. ఇటువంటి అనధికార అద్దెల ద్వారా నెలకు రూ.40 వేల వరకు వసూళ్లు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులను మభ్యపెడుతూ, ప్రస్తుతం బహిరంగ వేలంలో షాప్స్ పొందిన వారిని ఇబ్బంది పెడుతూ, అనధికార, చట్ట వ్యతిరేక మార్కెట్ ల ఏర్పాటు ఎందుకని, నిబంధనల మేరకు మార్కెట్ ఏర్పాటుకు కావాల్సిన విధానంలో దరఖాస్తు చేసుకుంటే కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రజా ప్రతినిధులు, మేయర్ అవకాశం మేరకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సూచించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిషన్ గ్రీన్ గుంటూరు పై మాట్లాడుతూ గుంటూరు నగరం గతంలో ఎన్నడూ లేని విధంగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డ్ లను అందుకుందని, అందుకు గత ఏడాది కాలంలో నగరంలో తీసుకున్న విప్లవాత్మక చర్యలే కారణమన్నారు. ఈ ఏడాది మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా దశల వారీగా 5 లక్షలు మొక్కలను నాటాలని సంకల్పించామని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ సంస్థ అర్బన్ గ్రీన్ కార్పోరేషన్ ద్వారా నగరంలోని డివైడర్లు, ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటడానికి సర్వే చేసి, టెండర్ ద్వారా మొక్కలను కొనుగోలు చేసామన్నారు. సదరు మొక్కలను ప్రైవేట్ నర్సరీల్లో కూడా విచారణ చేస్తే అందుకు తక్కువ ధరకే గ్రీనింగ్ కార్పోరేషన్ సరఫరా చెస్తుందన్నారు. కొన్ని పత్రికల్లో మొక్కలను టెండర్ లేకుండా కొనుగోలు చేస్తున్నారని ప్రజలను గందరగోళ పరిచే వార్తలు ప్రచురిస్తున్నారని, అటువంటి వార్తలు ప్రచురించే ముందు తమ వివరణ తీసుకుంటే బాగుంటుందన్నారు. లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం గూర్చి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనధికార లే అవుట్స్ ని క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం కల్పించిందని, అలాగే ఇటీవల్ క్యాబినెట్ లో అనధికార నిర్మాణాలను కూడా క్రమబద్ధీకరించుకోవడానికి నిర్ణయం తీసుకుందని ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడువు అనంతరం అనధికార లే అవుట్స్ కి ప్రభుత్వ సేవలైన విధ్యుత్, త్రాగునీటి సరఫరా, డ్రైనేజి అనుమతులు ఇవ్వడం జరగదని, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఈ నెల 9న యూరియా కొరత పై అన్నదాత పోరు కార్యక్రమం

**– పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో గురజాలలో వైసీపీ నిరసన కార్యక్రమం**

**– కారంపూడిలో అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు**



**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈ నెల 9వ తేదీన రెవెన్యూ డివిజన్ పరిధిలో రైతుకు మద్దత్తుగా యూరియా కొరత పై అన్నదాత పోరు అనే నిరసన కార్యక్రమన్ని నిర్వహించాలని వైసీపీ అధిష్టానం పిలుపునిచ్చింది. ఈ మేరకు పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద యూరియా కొరత పై అన్నదాత పోరు కార్యక్రమం జరగనుంది. దీనికి సంబంధించి మాచర్ల పార్టీ కార్యాలయంలో పిన్నెల్లి ఆదివారం పోస్టర్ ను ఆవిష్కరించగా కారంపూడి మండల నాయకులు సోమవారం స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమన్ని జయప్రదం చేయవలసిందిగా వైసీపీ నాయకులు కోరుతున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి బైరెడ్డి. బసివిరెడ్డి, సోషల్ మీడియా జిల్లా నాయకులు జక్కిరెడ్డి. నాగిరెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు జాన్ పాల్ నాయక్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొంకూరి. నాగేశ్వరరావు, సీనియర్ వైసీపీ నాయకులు కారంపూడి టౌన్ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, ఒప్పిచర్ల వైసీపీ నాయకులు వంకాయలపాటి. పిచ్చయ్య, బూత్ కమిటీ మండల అధ్యక్షులు కోట. శివరెడ్డి, మేధావుల సంఘం మండల అధ్యక్షులు బొగ్గవరపు. నాగరాజు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కిరణ్, యువజన విభాగం మండల కార్యదర్శి కొమెర. అంకారావు, మేధావుల విభాగం ప్రధాన కార్యదర్శి ప్రభు కిషోర్, మండల కార్యదర్శి దొంత. విరాంజనేయులు, పేటసన్నేగండ్ల వైసీపీ నాయకులు చిన్ని,బీసీ యువజన విభాగం నాయకులు మేకల. అమరయ్య, లక్ష్మీపురం నడికోట. చిరంజీవి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు కాట. శ్రీనివాసరావు, రామావత్. కోమటినాయక్, కిల్లా. కాశీ, చింతపల్లి సురే. వెంకటేశ్వర్లు, గుండెబోయిన. శివ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 11 న బాపట్లకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక







**బాపట్లసెప్టెంబర్8( లక్ష్యం న్యూస్ )**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీశాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్ ఈనెల 11వ తేదీన బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అన్నిశాఖల జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు. మడ అడవుల అభివృద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నాటుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. మంత్రి పర్యటన సజావుగా సాగడానికి సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకుడు కావడంతో ప్రజల అత్యధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. భద్రత ఏర్పాట్లు చూసుకోవాలని ఎస్పీకి సూచించారు. అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సముద్ర తీరం వెంట చెత్త, సీసా పెంకులు లేకుండా శుభ్రం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రోటోకాల్ పక్కాగా అమలు చేయాలన్నారు. స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ శాఖ, డ్వామాశాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫిజియో దినోత్సవం



**మాచర్ల : సెప్టెంబర్ 08 సోమవారం (లక్ష్యం న్యూస్ )**
మాచర్ల స్థానిక డిఎన్ఆర్ ఫిజియో క్లినిక్ వారు మాచర్ల లోని సూర్యకిరణ్ దివ్యాంగుల పాఠశాల లో ఫిజియో థెరపి క్యాంపు రోటరీ క్లబ్ మాచర్ల వారి సహకారం తో నిర్వహించడం జరుగుతుందిఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు తుమ్మల సత్య ప్రసాద్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సేవ చేయడమంటే దేవుడికి సేవ చేసినట్లే అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు,రొటీరియన్లు గోనుగుంట్ల రామ్మూర్తి, చెరుకూరి నరసింహారావు, పఠాన్ నాగురువలి, తిర్లిక శ్రీనివాస రావు, కోనేరు శంకర్, అన్నపురెడ్డి నాగార్జున రెడ్డి, జే యు కె ఎస్ ప్రసాద్, నరసింహ రావు, కూరపాటి శ్రీనివాస రాజు, పాల్గొన్నారు.



తమిళనాడు రాష్ట్రం చెన్నైలో ఈరోజు ఆధునీకరించిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక గ్రంథాలయాన్ని ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, నవ్యాంధ్ర తొలి ఉప సభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు



ఆంధ్రప్రదేశ్ సిఐడి డిపార్ట్మెంటులో సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన కె.వి శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసిన VVB9 న్యూస్ ఛానల్ ,మరియు జ్యోతిర్మయి విద్యా నికేతన్ అధినేత వల్లాపురప్పు వెంకట బాబు

# పాఠశాలకు వెళ్లే రహదారి ఆక్రమణ తొలగించి, అభివృద్ధి పరచండి..!



ప్రక్కన నివాసం నుంచి పాఠశాలలోకి వస్తున్న మురుగునీరు ..

కోడూరు తూర్పు వైపు మండల పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రానికి వెళ్ళు రహదారిని అభివృద్ధి పరచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు. కోడూరు బస్టాండ్ పక్కన ఉన్న మండల పరిషత్ పాఠశాలకు వెళ్లే దారి, ఆక్రమణకు గురైందని,పిచ్చి చెట్లతో మూసుకుపోయి దారిలోనే వర్షపు నీరు నిలుస్తుందని వాపోతున్నారు. పిల్లలు ఆ రహదారిలోనే వెళ్ళవలసి వస్తుందని కావున సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల దారి ఆక్రమణలు తొలగించి,దారి మార్గం అభివృద్ధి పరచాలని కోరుచున్నారు.

### సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన పై ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్లక్ష్యం

# పల్లెల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన శూన్యం




**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)**

వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడంతో కారంపూడి మండలంలోని పల్లెలో సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి. ఇప్పటి వరకు పల్లెల్లో సీజనల్ వ్యాధులపై కారంపూడి ఆరోగ్య శాఖ సిబ్బంది అవగాహన కల్పించడం లేదని పల్లెల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. జీతాలు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ.. ప్రజలకు సేవ చేయడంలో లేదని ప్రజల వాపోతున్నారు. ఇప్పటివరకు పల్లెల్లో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, జ్వరాలతో ఎంతమంది బాధపడుతున్న దృశ్యాలను మనందరం చూస్తూనే ఉన్నాము. కానీ ఆరోగ్యశాఖ సిబ్బంది మాత్రం ఎలాంటి చొరవ తీసుకోలేదని తెలుస్తుంది. ఇప్పటికైనా ఆరోగ్యశాఖ సిబ్బంది స్పందించి.. పల్లెల్లో ప్రతి ఇంటికి వెళ్లి .. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి వ్యాధులనుండి కాపాడుతారో లేదో.. వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# సమయం ఐనా కూడా తేరుచ్చుకొని ఉపాధి హామీ కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ కార్యాలయం




**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)**
సమయం10:40 ఐనా, కూడా ఉపాధి హామీ కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ కార్యాలయ లు తెరవలేదు. ప్రభుత్వ అధికారులు మాత్రం సమయం పాటించడంలో.. పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల స్థాయి అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారంటే.. గ్రామస్థాయి అధికారులు ఎంత మొత్తంలో నిర్లక్ష్యంగా ఉంటారో అర్థమవుతుందని మండల ప్రజలు అనుకుంటున్నారు.. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ప్రతి సోమవారం మండల స్థాయి అధికారులతో గ్రీవెన్స్ కార్యక్రమం పెడితే మాత్రం.. ఉదయం 8 గంటలకు హాజరవుతారు. ఇప్పుడు మాత్రం తమని అడిగేవారే లేరు అంటూ.. తమ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు తమ అత్తగారింటికి వెళ్లినట్లు వచ్చి పోతున్నారని స్థానిక మండల ప్రజలు మండిపడుతున్నారు.

# టీచర్ గా మారిన చదలవాడ

### రూ. 6లక్షలు తో పాఠశాల బిల్డింగ్ మరమ్మత్తులకు శంకుస్థాపన



**నరసరావుపేట టౌన్ సెప్టెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సోమవారం పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో గల తిలక్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరదాగా గణితం పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించనున్న కొత్త భవన మరమ్మతులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పాఠశాల పరిసరాలను పరిశీలించి మౌలిక సౌకర్యాల గురించి ప్రధానోపాధ్యాయుడు జి. వెంకట రమణారావుతో చర్చించారు. విద్యార్థులతో సరదాగా సంభాషిస్తూ వారికి గణితంలో కొన్ని ముఖ్యమైన అంశాలను బోధించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉత్సాహపరిచి, విద్యలో నిబద్ధత మరియు క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ శంకుస్థాపన కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తు. వారికి నాణ్యమైన విద్య, మంచి సౌకర్యాలు అందించడం మన బాధ్యత ఈ దిశగా మరిన్ని చర్యలు తీసుకుంటాం అని తెలిపారు ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానికులలో ఉత్సాహాన్ని నింపింది.

# సుల్తానాబాద్ లో వైద్య శిబిరం తెనాలి



**సెప్టెంబర్08(లక్ష్యంన్యూస్)**
స్థానిక 29 వ సుల్తానాబాద్ లోని వడ్డెర కాలనీలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి మొవ్వ ఏసుబాబు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రక్షిత్ శార్దూల్, ఆరోగ్య సిబ్బంది ఆ ప్రాంత ప్రజలకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలం, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు వ్యాధులు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, దోమల ద్వారానే డె%శీ%గ్యు మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబుతెలియజేశారు. డాక్టర్ రక్షిత్ శార్దూల్ మాట్లాడుతూ ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఇంటి లోపల బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు, శ్రీ కంత ఉమకాంత్, అందే బాల చంద్ర మౌళి, సిబ్బంది మల్లేశ్వరరావు , వేణుగోపాల్, శ్రీనివాసరావు హెల్త్ విజిటర్లు టి పద్మావతి, డి విజయ కుమారి, ఏఎన్ఎం, వై లత, గీత వాణి, అర్బన్ హెల్త్ సిబ్బంది వి తేజస్విని, పి రాఘవరెడ్డి, ఆశ వర్కర్లు, సుజాత భాయ్, లీల, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యత తో వ్యవహరించాలి

## - వెంకట మురళి

**బాపట్ల సెప్టెంబర్8 (లక్ష్యం న్యూస్)**

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన వాటికి ఆడిటింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆడిటింగ్ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు క్యూ లైన్ లో కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ వారికి షామ్యానాలు, మంచినీళ్లు అందుబాటులో ఉంచాలని, పోలీసులకు ఆయా కేంద్రాలలో విధులు కేటాయించాలని ఆయన అన్నారు. యూరియా కోసం వచ్చే



రైతులకు కేంద్రాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ప్రతి గ్రామాలలో గ్రామసభలు పెట్టి ఆ ఊరిలో వరి సాగు ఎన్ని ఎకరాల్లో చేయబడింది, ఎంత యూరియా సరఫరా చేశారు, ఇంకా ఎంత కావాలో వివరాలు తయారు చేయాలన్నారు. గ్రామసభలకు రైతులు రాకపోతే పొలాలకు వెళ్లి యూరియా సరఫరా పై వారికి అవగాహన కల్పించాలని,యూరియా సరఫరా లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు సృష్టించిన యెడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఏవోలు, ఏ డి ఏ లను హెచ్చరించారు.జిల్లాలోని అన్ని గ్రామాలలో భూములు, పొలాలు, ఇండ్ల స్థలాల రీ సర్వే జరుగుతుందని, అదేవిధంగా స్వామిత్వ సర్వే కూడా జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. అందరూ ఈ సర్వేలో



సహకరించి వారి ఆస్తులను కొలతలు వేయించుకొని ప్రాపర్టీ కార్డులు పొందాలని అన్నారు. ఎవరి ఆస్తులను వారే పరిరక్షించుకోవాలని ఆయన తెలిపారు.ఈనెల 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలో ఆత్మహత్యలు ఎక్కువైనాయని, 15 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు వారు ఎక్కువగా ఆత్మహత్యలకు గురి అవుతున్నారని, ఈ ఆత్మహత్యల నుండి ప్రజలను కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రొంపిచర్ల మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

## నిర్వహించిన సిపిఐ రైతు సంఘం

- ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి
- యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు
- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి

**నరసరావుపేట రొంపిచర్ల మండలం సెప్టెంబర్ 08(లక్ష్యం న్యూస్)::**

రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) సిపిఐ పిలుపులో భాగంగా సోమవారం రొంపిచర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు యూరియాని సకాలంలో అందించాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరువుల కొరతకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఎరువులు కొరత ఎక్కువై రైతాంగం తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎరువుల కొరత లేదని చెప్పడం సరైంది కాదని రైతుల వద్దకు వచ్చి యూరియా కొరత ఉందో లేదో చూడాలని అన్నారు ప్రభుత్వం ప్రతినిధి బృందాన్ని ఆయా జిల్లాలకు పంపించి సమస్య ఉందో లేదో తెలుసుకోవాలని అన్నారు రైతు లేనిదే రాజ్యం లేదని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం చెప్పిందని కానీ ఆచరణలో విత్తనాలు కల్తీ,ఎరువుల, కల్తీ,దళారుల చేతుల మోసపోవటం వంటివి జరుగుతున్నాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా ధరలు పెంచి బ్లాక్ లో అమ్ముకుంటూ ఇతర ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని దుర్మార్గ పద్ధతులలో అనేక రకాల సొసైటీలు,రైతు కన్నీరు పెట్టడం మంచిది కాదని అన్నారు రాయలసీమలో ఉల్లి రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నాయని వెంటనే ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతను తీర్చాలని అలాగే ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను స్తంభింప చేస్తామని పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని దళారులు బ్లాక్ మార్కెట్లో ఎరువులను అమ్ముకుంటున్నారని విమర్శించారు తక్షణమే రైతులకు ఎరువులను అందలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు,సిపిఐ మండల కార్యదర్శి రొద్ద అంజిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య,రైతు్సంగం నాయకులు నరసింహారావు,చిట్యాల శ్రీనివాసరెడ్డి పిచ్చిరెడ్డి సిపిఐ నాయకులు జమ్మలమూడి వెంకటేశ్వర్లు,రాజు,కోయ శీను తిమ్మరాజు,హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు సదస్సు

**తెనాలిసెప్టెంబర్08(లక్ష్యంన్యూస్)**

ఒకరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుదని, ప్రతిఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి అంధత్వ నివారణకు తమవంతు కృషి చేయాలని చెన్నైకు చెందిన డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ రాజీవ్ కుమార్ అన్నారు. స్థానిక బోస్రోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో విజ్ఞానవేదిన నిర్వహణలో సోమవారం సాయంత్రం జరిగిన జాతీయ నేత్రదాన పక్షోత్సవ ముగింపు సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సదస్సుకు నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి అధ్యక్షత వహించారు. రాజీవ్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మనదేశంలో అంధత్వ పొందిన వారికి ప్రతి ఏడాది 13 లక్షల కార్నియాలు అవసరం కాగా లక్ష కార్నియాలు మాత్రమే సేకరిస్తున్నప్పటికీ పలు కారణాలవల్ల వాటి ద్వారా 50 వేల మందికి మాత్రమే చూపు తెప్పించగలుగుతున్నామని అన్నారు. మొబైల్ ఫోన్, టి.వి.లు చూడటం వల్ల అనేకమంది చూపు కోల్పోతున్నారని, వాటితో పాటు పాస్ట్ పుడ్కు దూరంగా ఉంటూ పౌష్టికాహారం, పండ్లను అధికంగా తినాలని రాజీవ్ కుమార్ సూచించారు. అధ్యక్షత వహించిన మురళీకాంత్ మాట్లాడుతూ నేత్ర దానం అంటే కళ్ళను గుడ్లతో సహ పీకేస్తారనే అపోహాలు ఉన్నాయని, కేవలం కార్నియా మాత్రమే సేకరించి చూపులేని వారి కళ్ళకు అమరుస్తారని అన్నారు. ధన్వతరీ సంస్థకు చెందిన డాక్టర్ పి. భాస్కరరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి చనిపోయిన సమయం నుంచి 6 నుంచి 12 గంటలలోపు నేత్రదానం చేయడానికి సంసిద్ధతను ఫోన్ ద్వారా తెలియ జేసినట్లయితే తమ కంటి సేకరణ కేంద్రం ద్వారా వారి నేత్రాలను సేకరించి కార్నియా అంధత్వం గల వారికి ఉచితంగా అమర్చే ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో విజ్ఞానవేదిన ప్రధాన కార్యదర్శి కె. పుల్లారావు, హైదరాబాద్కు చెందిన డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంక్ మేనేజర్ ఆర్. పవనకుమార్, కంటి చూపు కోల్పోయి డాక్టర్ అగర్వాల్స్ ఐ బ్యాంక్ ద్వారా కార్నియా అమర్చడం ద్వారా ఉచితంగా కంటి చూపు పొందిన తెనాలికి చెందిన ఎం. శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. పాఠశాలకు



చెందిన బాలబాలికలకు ఉచితంగా నేత్ర పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా విని కంటి సమస్యలకు సంబంధించిన అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పన బాలబాలికలకు అప్పటికప్పుడు బహూమతులు అందించారు. రాజీవ్ కుమార్ తో పాటు సదస్సులో పాల్గొన్న అతిథులందరికీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసిన గొప్ప ప్రతిభావంత కళాకారుడు డాక్టర్ గరికపాటి

## డాక్టర్ గరికపాటి రాజారావుకు ఘనంగా 62 వ వర్ధంతి నివాళులర్పించిన ప్రజానాట్యమండలి, సిపిఐ నాయకులు



**మంగళగిరి సెప్టెంబర్ 08 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ప్రజానాట్యమండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసి నాటక సంఘం ద్వారా అనేకమంది ప్రతిభావంతమైన కళాకారులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి గరికపాటి రాజారావు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య కొనియాడారు. మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో డాక్టర్ గరికపాటి రాజారావు 62వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు ఆంధ్రప్రదేశ్ లో తెలుగు సాంస్కృతిక రంగంలో ఒక ప్రభంజనం సృష్టించిన సినీ దర్శకుడు,గొప్ప కళాకారుడు అని జంగాల కొనియాడారు.గొప్ప సినీ దర్శకుడు రంగస్థలంలో అనేకమంది నటుల్ని తీర్చిదిద్దటంలో మాత్రమే కాకుండా ఒకానొక చారిత్రక సన్నివేశంలో దున్నేవాడికే భూమి కావాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ నినాదాలు ఇచ్చి తెలంగాణ నైజాం నవాబు కు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజానాట్యమండలి ఒక సంస్థ ద్వారా గరికపాటి రాజారావు కొన్ని వందల మంది కళాకారులను సృష్టించి దానికి కావాల్సినటువంటి కళా ప్రక్రియల్ని సృష్టించి ఎంతో మందిని ఆ సాయిధ పోరాటంలో కలల ద్వారా చైతన్యవంతం చేసి గొప్ప దార్శనికుడు గరికపాటి రాజారావుని కొనియాడారు. ఆయన యొక్క ప్రభావం తెలుగు సంస్కృతరంగం, పైనే కాకుండా జమిందారులకి, నవాబులకు వ్యతిరేకంగా కలలు ప్రజా చైతన్య కోసం ప్రజా ఉద్యమం కోసమని తన పాటలు, తెలుగు నాటక తరంగాన్ని ఒక మలుపు తిప్పిన గొప్ప కళావేత గరికపాటి రాజారావు అని జంగాల అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు కల కోసం కాదు కల ప్రజల కోసం అనే నినాదంతో తన తుది శ్వాస విడిచే వరకు కూడా పనిచేశారని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటం విజయవంతం అవ్వటానికి ప్రధాన భూమిక వహించినటువంటి మాభూమి లాంటి నాటకాన్ని సృష్టించి ఆంధ్రదేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నోవేల ప్రదర్శించినటువంటి నటుడు డాక్టర్ గరికపాటి రాజారావుని కొనియాడారు. అంతేకాదు ఇవాళ వెండి తెర మీద వెలుగొన్నటువంటి మిక్కిలినేని,అల్లు రామలింగేశ్వరరావు, గుమ్మడి జమున, ఇంకా అనేకమంది నటులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్చి పరిచయం చేసినటువంటి వ్యక్తి డాక్టర్ గరికపాటి రాజారావు ఇవాళ విష సంస్కృతి తో ఉన్నటువంటి కలలో సమాజం మీద విజృంభిస్తున్నాయి.ఈ దశలో డాక్టర్ గరికిపాటి తీసినటువంటి మార్గంలో కలకల కోసం కాదు కల ప్రజల కోసం కళ అనేది ప్రజాభివృద్ధికి ప్రజా అభ్యుదయానికి ఉపయోగపడాలి తప్ప ప్రజా విచ్ఛిన్నానికి దాన్ని వాడు రాదని సూక్తితో ఇవాళ కళాకారులు ముందుకెల్లాలి అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ గరికిపాటి స్ఫూర్తితో ఆంధ్ర ప్రదేశ్ నాట్యమండలి మండల కళాకారులుగా ఆ కోవలోని ఆ దారిలోనే ఇప్పటికి నడుస్తున్నామని ప్రజానాట్యమండలి నాయకులు కంచర్ల కాశయ్య అన్నారు. డాక్టర్ గరికపాటి రాజారావు ఉత్తిరీత్యా వైద్యుడు, రాజారావు ఉచిత వైద్య సేవలు అందించడానికి విజయవాడలోనే పోరంకిలో ప్రజా వైద్యశాల నెలకొల్పి ఫీజులు తీసుకోకుండా మందులు కూడా తానే ఉచితంగా కొనుగోలు చేసి రోగులకు సేవ చేసేవాడని కొనియాడారు.తను ఆర్థికంగా దెబ్బతిన్న పేదవారికి ఉచిత వైద్యం సేవా అందిస్తూనే ఉండేవాడని కొనిఆడారు. ముందుగా కంచర్ల కాశయ్య గరికపాటి రాజారావు మీద పలు గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె వి వి ప్రసాద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్,జవ్వాది సాంబశివరావు, ముసునూరి సుహాస్, చిన్ని సత్యనారాయణ, ఆర్దల వెంకట్రామయ్య, భాష, ప్రజానాట్యమండలి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన ఎల్వోసీ చెక్కు అందజేత

## మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

**మంగళగిరి సెప్టెంబర్ 08 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**



మంగళగిరి పట్టణంలోని కొత్తపేటకు చెందిన షేక్ సలీమా కుమార్తె జోయా అశ్రత్ (3సం) అనారోగ్యానికి గురికాగా విజయవాడలోని ఆంధ్రా ఆస్పటల్‌లో చికిత్స చేయిస్తున్నారు. సలీమా కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో మంత్రి నారా లోకేష్‌కు అర్జీ పెట్టుకోగా వెంటనే స్పందించిన ఆయన సీఎంఆర్ఎఫ్ అధికారులతో మాట్లాడి రూ. 2 లక్షల 50 వేల ఎల్వోసీని మంజూరు చేయించారు. ఆ ఎల్వోసీ పత్రాన్ని టీడీపీ నాయకులు సోమవారం జోయా అశ్రత్ తల్లికి అందజేశారు. దీనితో మంత్రి నారా లోకేష్‌కు జోయా అశ్రత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని, గత వైసిపి ప్రభుత్వం దీనిని నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 1వ వార్డు అధ్యక్షులు శ్రీనివాసరావు, కె రమేష్ బాబు, పోలూరి నాగేశ్వరరావు, ఎం రామకోటేశ్వరరావు, షేక్ సలీమ్ బాష, బాణాల రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం





**తెనాలి సెప్టెంబర్08(లక్ష్యంన్యూస్)**

మానవసేవే మాధవ సేవ అనే దృక్పథంతో యోగ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య తెలిపారు.సోమవారం స్థానిక గాంధీ నగర్ లోని శిరిడి సాయి వృద్ధాశ్రమంలో శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో రత్నం లక్ష్మీదేవి 6వ వర్ధంతిసందర్భంగా కుమారులు గణేష్ వర్మ,ప్రసాద్ వర్మ కుటుంబ సభ్యుల సహకారంతో వృద్ధులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్య బోధించాలి

### Ex.MLC.Dr.A.S. రామ కృష్ణ

**గుంటూరు సెప్టెంబర్ 8 లక్ష్యం న్యూస్**



ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్య బోధించాలి అని ఉపాధ్యాయ మాజీ శాసన మండలి సభ్యులు %ణతీ.ూ.ూ%. రామ కృష్ణ అన్నారు. సెప్టెంబర్ 5 న విజయవాడ లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాష్ట్ర అవార్డ్ పొందిన పట్టాభిపురం మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల లో ఫిజికల్ డైరెక్టర్ గుమ్మడి సుశీల మాధవి కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు %%. వీర బాబు అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా హాజరైన %ణతీ.ూ.ూ% . రామకృష్ణ మాట్లాడుతూ సుశీల మాధవి తన వృత్తి పట్ల అంకిత భావంతో పని చేసిందని ,ఎంతో మంది విద్యార్థులు కు ఆర్థిక సహాయం చేసి చదివించారని , అనేక సార్లు తను క్రీడలలో పాల్గొని పథకాలు సాధించారని, తను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డ్ తీసుకోవడం పూర్తి అర్హురాలని కొనియాడారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (%చీూ%)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు మాట్లాడుతూ సుశీల మాధవి తన 25 సంవత్సరాల సర్వీసు లో మంచి వ్యాయామ ఉపాధ్యాయు రాలుగా పేరు తెచ్చుకున్నారని, %చీజజ% ఆఫీసర్ గా మంచి సర్వీసు అందించారని, %చీజజ% లో ఉన్న అనేక మంది విద్యార్థులు ఐఐటి లో సీట్లు సాధించారని, ఎంతో మంది ఉపాధ్యాయులు కు ఆదర్శం గా నిలిచారని కొనియాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు %�d% విద్యార్థులు దుశ్శాలువా మరియు పూలమాలతో అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు %జీ%. రమా దేవి, %ూ%. హర గోపాల్, సుశీల మాధవి తల్లి దండ్రులు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నగర నాయకులు షేక్ అబ్దుల్ ఖలీల్, %ు%. లలిత బాబు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం.



**నాదెండ్ల సెప్టెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**

జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో సోమ వారం మండల కేంద్రమైన నాదెండ్ల లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం జరిగింది. పాఠశాల ప్రత్యేక అధికారిణి మాధవీలత అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు పాల్గొని చదువు అవశ్యత గురించి విద్యార్థినులకు వివరించారు. అక్షరాస్యత సాధించిన దేశాలు అభివృద్ధి పదంలో ఉన్నాయని, అక్షరాస్యతలో వెనకబడిన దేశాలు ఇంకా అభివృద్ధికి నోచుకోలేదని ఈ సందర్భంగా డా.పీవీ సుబ్బారావు అన్నారు. మన దేశం కూడా నూరు శాతం అక్షరాస్యం సాధించినప్పుడే అభివృద్ధి పదంలో అగ్రస్థానంలో వుంటుందని, అందుకోసం అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మరో అతిథి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ అక్షరం ఓ శక్తి వంతమైన ఆయుధం అన్నారు. ఇందులో భాగంగా పాఠశాల గ్రంథాలయానికి 50 రకాల బాలల పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు వడ్లన సతీష్ చంద్ర, తదితరులున్నారు.

## అన్నదాత పోరు - రైతన్నకు బాసటగా

# వైఎస్సార్‌సీపీ పోస్టర్లను ఆవిష్కరణ



**చిలకలూరిపేట సెప్టెంబర్ 8( లక్ష్యం న్యూస్)**

అన్నదాత పోరుకు వైఎస్సార్‌సీపీ బాసటగా నిలుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇంచార్జి విడదల రజని అన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్నదాత పోరు - రైతన్నకు బాసటగా వైఎస్సార్‌సీపీ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విడదల రజని మాట్లాడుతూరైతుల సమస్యలపై వైఎస్సార్‌సీపీ పోరాడుతుందని, వారికి అండగా ఉంటుందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు. రైతుల పక్షాన వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, వారి హక్కుల కోసం నిలబడుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 9-9-2025

## నేడు పేటపురపాలక సంఘం


# అత్యవసర సమావేశం

**చిలకలూరిపేట**

**సెప్టెంబర్ 8( లక్ష్యం న్యూస్)**
మున్సిపల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నేడు (మంగళవారం) అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్ లో ఈ సమావేశం జరగనుంది.ఈ సమావేశంలో కీలకమైన అంశాలపై కౌన్సిలర్లు చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు.



# కొల్లి లక్ష్మయ్య చౌదరికి ఘన నివాళులు



**మంగళగిరి సెప్టెంబర్ 08 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి సీకే కన్వెన్షన్ లో సోమవారం రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ కన్వీనర్, నవులూరు గ్రామ మాజీ సర్పంచ్ కొల్లి లక్ష్మయ్య చౌదరి సంస్మరణ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ తోపాటు, వివిధ పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై కొల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ రావూరి రమేష్ బాబు, టీడీపీ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, అన్నే చంద్రశేఖర్, మన్నెం రమేష్ బాబు, అనిత, బెల్లంకొండ నరసింహారావు, పాతర్ల రమేష్, గోవాడ బ్రదర్స్ తదితరులు నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.?

# అన్నా క్యాంటీన్ ను సందర్శించిన

## మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి



**నందిగామ పట్టణం ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
: ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ లోని రైతు బజార్ నందు అన్నా క్యాంటీన్ ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అనంతరం మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి పనుల మీద వచ్చిన వారికి అన్న క్యాంటీన్ ఆకలి తీర్చే అమ్మలాగా దోహదపడుతుందని అన్నం పరబ్రహ్మ స్వరూపమని , అన్న ప్రసాదాన్ని ఎవరు వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ పాల్గొన్నారు.

# హెచ్ఐవి రోగనిర్ధారణ కిట్ల సమస్య పరిష్కరించాలి




**తెనాలి ఆగస్ట్08(లక్ష్యంన్యూస్)** రాజీవ్ యువజన సేవా సంఘం, హెచ్ఐవి పాజిటివ్ పీపుల్ నెట్వర్క్ ద్వారా 1982 సంవత్సరం నుండి సేవ చేస్తున్నామని అయితే గవర్నమెంట్ హాస్పిటల్లో హెచ్ఐవి రోగులకు టెస్టు కోసం మూడు కిట్లు ఇస్తున్నారని, ఇప్పుడు ఈ కిట్లు కొరత జిల్లాలోనే ఏర్పడిందని చెబుతున్నారంటూ రాజీవ్ యువజన సేవా సంఘం, హెచ్ఐవి పాజిటివ్ పీపుల్ నెట్వర్క్ అధ్యక్షులు వి. సూరిబాబు సోమవారం ప్రభుత్వ వైద్యశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పరిశీలించి మాకు న్యాయం చేయవలసిందిగా రాజీవ్ యువజన సేవా సంఘం అధ్యక్షులు వి సూరిబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తన లేఖలో విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు.

# ఆర్యవైశ్య జర్నలిస్ట్ ల సంక్షేమఆవిర్భావ సంబరాలు

## కేక్ కట్ చేస్తున్న జర్నలిస్టు, ఆర్యవైశ్యులు



**మాచర్ల : సెప్టెంబర్ 08 సోమవారం ( లక్ష్యం న్యూస్ )**
రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవాసంఘం ఆవిర్భావం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల లోని విజయలక్ష్మి మార్బుల్ , గ్రానైట్ కార్యాలయం లో స్టేట్ కమిటీ కన్వీనర్, కలం కౌంటర్ రవి, కన్వీనర్ల పిలుపుమేరకు ఆవిర్భావసంబరాలుసోమవారం నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గ ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు తుమ్మేపల్లి సాంబశివరావు మాట్లాడుతూ విలేకరులు ఐక్యమత్యంతో కలిసికట్టుగా ఉండాలని కోరారు. నిరుపేద ఆర్యవైశ్య విలేకరులకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి చెన్నకేశవరావు, బచ్చు రాజ్ కుమార్, వేముల లక్ష్మణ్, కట్టమూరి శ్రీ రామ మూర్తి, రామారావు, ఏచూరి సురేష్, బొగ్గవరపు కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొనుగోళ్లపై అవగాహన కార్యక్రమం



**యడ్లపాడు సెప్టెంబర్ 8 (లక్ష్యం న్యూస్):**
గ్రామంలోని మెయిన్ బజార్ లోని స్టేజి వద్ద యూరియా కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఏ హరిప్రసాద్ మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా నిలువలు ఉన్నాయని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో, ఎరువుల దుకాణాల్లో కూడా యూరియా అందుబాటులో ఉందని అన్నారు. యూరియా గురించి రైతు సోదరులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా కౌలు రైతు కార్డులను వీఆర్వోల దగ్గర తీసుకొని పంట నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. తద్వారా కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు పంట మద్దతు ధర లభిస్తుందని అన్నారు. పంట కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి విజయశ్రీ, మండల అభివృద్ధి అధికారి హేమలతాదేవి, డిప్యూటీ తహసిల్దార్ ఎన్ అనురాధ, వీఆర్వో ఎస్ కే భాష, ఎస్.కె రఫీ ఉల్లా, యడ్లపాడు పంచాయతీ కార్యదర్శి ఏ శశికళ, వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు,

# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకోండిః సిడిపిఓ క్రిష్ణవేణి

**మాచర్ల : సెప్టెంబర్ 08 సోమవారం (లక్ష్యం న్యూస్)**
పల్నాడు జిల్లా ఐసిడిఎస్ మాచర్ల ప్రాజెక్టు పరిధిలోని 7 అంగన్వాడి కార్యకర్తలు,19 అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం..చివరి తేదీ ఈనెల 20మాచర్ల,వెల్దుర్తి, రెంటచింతల,దుర్గి, కారంపూడి మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న 7 అంగన్వాడి కార్యకర్తలు,19 అంగన్వాడి సహాయకుల (హెల్పర్స్) పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ మాచర్ల ప్రాజెక్టు అధికారిని క్రిష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మండలాల వారీగా అంగన్వాడి కార్యకర్తల ఖాళీలు ఈ విధంగా ఉన్నాయి.
(1) దుర్గి మండలం, జంగమహేశ్వరపాడు, బిసి(డి), సెంటర్ నెంబర్ 68, సెంటర్ కోడ్ 0707065,
(2) వెల్దుర్తి మండలం, వెల్దుర్తి-3, బిసి(ఏ), సెంటర్ నెంబర్ 54, సెంటర్ కోడ్ 0709128. (3) మాచర్ల మున్సిపాలిటీ 18 వ వార్డు, ఎస్సి (2), సెంటర్ నెంబర్ 7, సెంటర్ కోడ్ 0709154.
(4) మాచర్ల మండలం, అలుగురాజుపల్లి, జనరల్, సెంటర్ నెంబర్ 40, సెంటర్ కోడ్ 070925. (5) వెల్దుర్తి మండలం, శ్రీరాంపురం తండా-1, ఎస్టి, సెంటర్ నెంబర్ 75, సెంటర్ కోడ్ 0709076. (6) కారంపూడి మండలం,బ్రహ్మనాయుడు కాలనీ, ఎస్టి, సెంటర్ నెంబర్ 83, సెంటర్ కోడ్ 0707116. (7) దుర్గి మండలం, నెహ్రూ నగర్ తండా, ఎస్టీ, సెంటర్ నెంబర్ 8, సెంటర్ కోడ్ 0707085.లిఅంగన్వాడి
హెల్పర్స్ ఖాళీలు ఈ విధంగా ఉన్నాయి.
(1) రెంటచింతల మండలం, జెట్టిపాలెం-1, ఎస్సి(2),సెంటర్ నెంబర్77, సెంటర్ కోడ్ 0709096.
(2) మాచర్ల మండలం, అచ్చమ్మ కుంట-2, ఎస్టి, సెంటర్ నెంబర్ 75, సెంటర్ కోడ్0709165. (3) దుర్గి మండలం, జంగమహేశ్వరపాడు, బిసి(డి), సెంటర్ నెంబర్ 68, సెంటర్ కోడ్ 0707065.
(4) మాచర్ల మున్సిపాలిటీ,29 వ వార్డు,బీసీ(ఇ), సెంటర్ నెంబర్ 44, సెంటర్ కోడ్0709125.
(5) కారంపూడి మండలం,
పేటసన్నెగండ్ల-2,
ఎస్సీ(2),సెంటర్ నెంబర్7, సెంటర్ కోడ్ 0707126.
(6) వెల్దుర్తి మండలం, పట్లవీడు-2,బిసి (ఎ), సెంటర్ నెంబర్4, సెంటర్ కోడ్ 0709071,
(7) దుర్గి మండలం, ధర్మవరం-3, జనరల్,సెంటర్ నెంబర్5, సెంటర్ కోడ్ 0707090.
(8) రెంటచింతల మండలం, పాల్వాయి-2, ఎస్సీ(2), సెంటర్ నెంబర్ 22, సెంటర్ కోడ్ 0709089.
(9) వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు-1, ఎస్సీ(2), సెంటర్ నెంబర్ 41, సెంటర్ కోడ్ 0709068.(10) మాచర్ల మండలం,విజయపురిసౌత్-1, బిసి(ఏ) సెంటర్ నెంబర్ 20, సెంటర్ కోడ్ 0709029.(11) రెంటచింతల మండలం, పాలువాయి-3,
బిసి(ఏ), సెంటర్ నెంబర్29,సెంటర్ కోడ్ 0709143.
(12) రెంటచింతల మండలం, మంచికల్లు-1,
బిసి(డి), సెంటర్ నెంబర్64, సెంటర్ కోడ్ 0709112.(13) కారంపూడి మండలం, కారంపూడి-2,
బిసి(డి), సెంటర్ నెంబర్89, సెంటర్ కోడ్ 0707092.(14) కారంపూడి మండలం,
పేటసన్నెగండ్ల-1, ఎస్సీ(2), సెంటర్ నెంబర్ 52, సెంటర్ కోడ్ 0707125. (15) వెల్దుర్తి మండలం,
కేపీగూడెం-3, ఎస్టి, సెంటర్ నెంబర్ 25, సెంటర్ కోడ్ 0709140. (16) మాచర్ల మండలం, అచ్చమ్మ కుంట-1 ఎస్టి, సెంటర్ నెంబర్ 33, సెంటర్ కోడ్ 0709052. (17) దుర్గి మండలం, ధర్మవరం-1, ఎస్సీ(2), సెంటర్ నెంబర్ 66, సెంటర్ కోడ్ 0707088.
(18) వెల్దుర్తి మండలం, శ్రీరాంపురంతండా-1, ఎస్టి, సెంటర్ నెంబర్ 58, సెంటర్ కోడ్ 0709076. (19) వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు-3,
బిసి(ఏ), సెంటర్ నెంబర్ 45, సెంటర్ కోడ్ 0709136.
ఈ విధంగా ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేయగోరు అభ్యర్థినిలు
ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తులను నేరుగా మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న బీసీ హాస్టల్ పక్కన గల ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని సిడిపిఓ క్రిష్ణవేణి తెలిపారు. దరఖాస్తు చేయగోరు అభ్యర్థినిలకు అర్హతలుః
1.స్థానికులైన వివాహిత మహిళలు అయి ఉండాలి.
2.వయస్సు ది01-07-2025 నాటికి 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరముల లోపు ఉండవలెను.
3.అంగన్వాడీ కార్యకర్త మరియు హెల్పర్ పోస్టులకు కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.
4.అదనపు విద్యార్హతలకు ప్రాముఖ్యత ఇవ్వబడదు.



దరఖాస్తులకు జతపరచవలసిన ధ్రువీకరణ పత్రములుః
1.పాస్పోర్ట్ సైజ్ ఫోటో.
2.పదవ తరగతి ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రము (మార్కుల జాబితా).
3.ఆధార్ కార్డు.
4.కుల ధ్రువీకరణ పత్రము.
5.వివాహ ధ్రువీకరణ పత్రం.

**గమనికః**
పదవ తరగతి ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రము (మార్కుల జాబితా),ఆధార్ కార్డు,కుల దృవీకరణ పత్రములతోపాటు పాక్షిక అంగవైకల్యము, భర్త మరణించిన మరణ ధ్రువీకరణ పత్రము,18 సంవత్సరముల లోపు పిల్లలు ఉన్నచో వారి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రములు, అనాధలు బాలసదనము ప్రభుత్వ వసతిలో ఉన్నవారు అయినచో తగిన ధ్రువీకరణ పత్రము, ఫ్రీ స్కూల్ స్కెచ్ ట్రైనింగ్ అయినచో తగిన ధ్రువీకరణ పత్రములు ఉన్నచో దరఖాస్తుతోపాటు సమర్పించవలెను. అలా సమర్పించిన వారికి మాత్రమే అదనపు మార్కులు కేటాయించబడును.తదుపరి జతపరుచుట వీలుపడదు. అదనపు మార్కులు కేటాయించబడవు జిరాక్స్ కాపీలపై తప్పనిసరిగా అటెస్టేషన్ చేయించి కార్యాలయంలో సమర్పించవలెను. దరఖాస్తులు ది.20- 9-2025 సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాలని సిడిపిఓ కృష్ణవేణి తెలిపారు. ఈనెల 13,14 తేదీలు సెలవు దినములు కనుక కార్యాలయం పనిచేయదు అని సిడిపిఓ పేర్కొన్నారు.
పూర్తి వివరాలకు 9440814512 నెంబర్ను సంప్రదించవచ్చన్నారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన

## పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

### ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 111 ఫిర్యాదులు అందాయి



**నరసరావుపేట సెప్టెంబర్ 08 (లక్ష్యం న్యూస్):::**
సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన పత్తిపాటి శివన్నారాయణ అను అతను దీపాల దిన్నె గ్రామంలోని సబ్ స్టేషన్లో పనిచేస్తున్నట్లు,ఇటీవల %జూూజూ% యాప్ నందు 2,12,130/- రూపాయలు పెట్టుబడి పెట్టగా 52,470/- రూపాయలు వెనక్కు పంపినట్లు మిగిలిన డబ్బులు వెనక్కి పంపాలంటే ఎక్కువ మొత్తంలో పెట్టుబడి చేస్తే మనకు పంపిస్తామని చెప్పగా మోసపోయినట్లు తెలుసుకొని తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట మండలం తాతపూడి గ్రామానికి చెందిన ఇంటూరి సుబ్బాయమ్మ 1.70 సెంట్ల భూమిని తన పెద్ద కుమారుడైన ఇంటూరి రంగనాథ్ బాబు గారి పేరిట వీలునామా రాసి ఇవ్వగా తన పెద్ద కుమారుడు మరణానంతరం రఘునాధ బాబు పేరిట ఉన్న వీలునామా ను రద్దు పరిచి ఫిర్యాది తన పేరిట ఆన్లైన్ చేయించుకోవడం జరిగింది. కొంతకాలం తర్వాత ఇంటూరి రఘునాధ బాబు కుమారుడైన సుమంత్ ఫిర్యాది బాగోగులన్నియు చూసుకుంటానని చెప్పి నమ్మించి ఫిర్యాది పేరిట ఉన్న 1.70 సెంట్ల భూమిని తన పేరిట మార్చుకున్నట్లు, అవి కాకుండా అన్ని పేపర్ల పై సంతకములు చేయించుకుని 12 సవర్ల బంగారం, పది లక్షల డబ్బులు అప్పుగా తీసుకున్నట్లు నోట్లు వ్రాయించి మోసం చేసినందుకు గాను ఫిర్యాది తగిన న్యాయం కొరకు ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. చిలకలూరిపేట మండలం పసుమతి గ్రామానికి చెందిన మందపల్లి ప్రసన్న ఆంజనేయులు క్రితం హైదరాబాద్ నందు చిన్న ప్రైవేటు ఉద్యోగం చేసినట్లు ఆ సమయంలో కే. ఉపేందర్ రెడ్డి అను అతను పరిచయమైనట్లు, తరువాత ఫిర్యాదు అక్కడి నుండి వచ్చి తన స్వగ్రామంలో ఉంటున్నట్లు, ది.10/07/2024 వ తేదీన ఉపేందర్ రెడ్డి ఫిర్యాదికి ఫోన్ చేసి తనకు తెలిసిన గూడపాటి ప్రసాద్ మరియు అతని భార్య గోడపాటి రాధిక అను వారి కన్స్ట్రక్షన్ చివరి స్టేజిలో ఉన్నట్లు, డబ్బులు అవసరం అయినట్లు, డబ్బులు సర్దుబాటు చేస్తే ఒక సంవత్సరం కాలంలో తిరిగి ఇస్తారు అనగా ఫిర్యాది గూడపాటి ప్రసాద్ మరియు గోడపాటి రాధికతో మాట్లాడించమని చెప్పగా గూడపాటి ప్రసాద్ మరియు అతని భార్య గూడపాటి రాధిక ఫిర్యాదికి ఫోన్ చేసి ఒక సంవత్సర కాలంలో మీ డబ్బులు



తిరిగి ఇచ్చేస్తాము. ఇబ్బందుల్లో ఉన్నాము అప్పుగా ఇవ్వమనగా ఫిర్యాది గ్రామంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నందు దాచి ఉంచిన 15 లక్షల రూపాయలు పసుమర్రు ఫిర్యాది బ్యాంకు ఖాతా నుండి వారి బ్యాంకు ఖాతా కు 18.07.2024 న నెఫ్ట్ ద్వారా బదిలీ చేయడం జరిగినట్లు, అయితే సదరు గడువు సంవత్సరం పూర్తయిన వెంటనే ఫిర్యాదు తన డబ్బులు తనకు తిరిగి చెల్లించమని అడుగగా వారి వద్ద నుండి ఎటువంటి స్పందన రాకపోయేటప్పటికి ఒక లీగల్ నోటీసు పంపడం జరిగినట్లు, అది అందుకున్న వెంటనే గుడిపాటి రాధిక మరియు గుడిపాటి ప్రసాద్ లు ఫిర్యాదుకు ఫోన్ చేసి లీగల్ నోటీసు పంపిస్తే డబ్బులు వస్తాయి అనుకుంటున్నావా అని తిడుతూ నానా దుర్భాషలాడుతూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేసినందుకు గాను వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట కు చెందిన విప్పర్ల ఏడుకొండలు అని అతను వారి దగ్గర బంధువు అయిన భూపతి వీరాంజనేయులు అను అతనికి షేర్స్ లో వ్యాపారం నిమిత్తం ఫిర్యాది మరియు ఫిర్యాదు స్నేహితుల వద్ద నుండి 11,70,000/- రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు అప్పుగా తీసుకున్న డబ్బుకు 1% వడ్డీ ఇస్తానని చెప్పి రెండున్నర నెలల తరువాత భార్య మరియు పిల్లలను తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు, అతని గురించి వారి తల్లిదండ్రులను అడుగగా ఎక్కడికి వెళ్ళినారో తెలియదు అని సమాధానం చెబుతున్నట్లు కావున తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి దుర్గా పెద్ద కుమారుడు అయిన తమ్మిశెట్టి నవీన్ గత మూడు సంవత్సరాల క్రితం వారి ఇంటి పక్కన వారు చెట్టు కొమ్మలు కొట్టినప్పుడు స్తంభం పడి కరెంటు షాక్ తో చనిపోయినట్లు, అప్పుడు పెద్ద మనుషుల సమక్షంలో 2,00,000/- రూపాయలు ఇచ్చినట్లు, ఫిర్యాది భర్త డబ్బులు తీసుకొని వెళ్ళి ఎవరికి చెప్పకుండా రెండో వివాహం చేసుకున్నట్లు, ఫిర్యాదిని చీటికిమాటికి కొడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు, అతనికి ఫిర్యాది అత్తమామలు మరియు రెండవ భార్య సహకరిస్తున్నందుకు గాను వారిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు. ఈ పిజిఆర్ఎస్ నందు ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) జెవి.సంతోష్, నరసరావు పేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకటరమణ పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

## - ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు

**చిలకలూరిపేట సెప్టెంబర్ 8 (లక్ష్యంన్యూస్)**
నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కస్మూరు గ్రామం లో బారు నాగేంద్ర వారి అనుచరులు 7గురు మద్యంసేవించి విచక్షణారహితంగా నాయీబ్రాహ్మణులైన ముగ్గురు ఆడవాళ్ళపై ముగ్గురు మగవాళ్ళపై దాడి చేయటాన్ని ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం రాత్రి సమయంలో బారు నాగేంద్ర ఆయన అనుచరులు మద్యం సేవించి నాయీబ్రాహ్మణులైన నావిధ



శశికళ శావర%శీ%బాకం సెల్వి రాయిపూడి భావన మరియు ఇరుపూరు తరుణ్ తేజ రవీంద్ర నావిది సుమన్ అనువారాలను అకారణంగా మద్యం మత్తులో చితకబాది దాడి చేయడం అత్యంత దుర్మార్గమని నరసింహారావు అన్నారు. ఆధునిక యుగంలో కూడా సభ్య సమాజం సిగ్గుపడే విధంగా నాయీబ్రాహ్మణులపై దాడులు జరగటం హేయమైన చర్యని అన్నారు దాడికి ప్రధాన కారకులైన బారు నాగేంద్ర అతని అనుచరులపై నాన్ బేల్ బుల్ కేసు నమోదు చేయాలని ప్రధాన కారకుడు అయిన వారిని వెంటనే అరెస్టు చేయాలని నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
పేరుమామిళ్లలో నాయీ బ్రాహ్మణుడు మిస్సింగ్ కేస్ గిద్దలూరు నియోజకవర్గం ఆకివీడులో మహిళపై వివక్షత ఈ విధంగా నాయీ బ్రాహ్మణులపై అధ్యక్షగా దాడులు జరుగుతున్న రీత్యా నాయీబ్రాహ్మణ పై ఎలాంటి దాడులు జరగకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాంటి రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభ్యుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నాయి బ్రాహ్మణులపై ఈఇలాంటి దాడులు పునరావడం కాకుండా ప్రభుత్వ పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు
ఈ దాడిని ఖండించిన వారిలో నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొన్నపాటి నరేష్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ కరుణాకర్ గుంటూరు అర్బన్ జేఏసీ కార్యదర్శి తిరువల్లూరు హరినాథ్ బాబు తదితరులు ఉన్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 9-9-2025

# భీమవరం,గండ్లూరు గ్రామాలను సత్తెనపల్లి

# మున్సిపాలిటీలో విలీనమును ఉపాసంహరించుకోవాలి....

## -భీమవరం,గండ్లూరు గ్రామ ప్రజలు



ర్యాలీలో పాల్గొన్న భీమవరం,గండ్లూరు గ్రామ ప్రజలు..

**సత్తెనపల్లి రూరల్,సెప్టెంబర్ 8(లక్ష్యం న్యూస్):**
భీమవరం, గండ్లూరు గ్రామాలను సత్తెనపల్లి మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.. సత్తెనపల్లి రూరల్ మండలం భీమవరం,గండ్లూరు గ్రామాలను సత్తెనపల్లి పురపాలక సంఘంలో విలీనం చేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ కొల్లు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద, గ్రామ సచివాలయం వద్ద ప్లక్కార్డులతో మున్సిపాలిటీ వద్దు, పంచాయితీయే ముద్దు, మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలి అంటూ ధర్నా చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేసిన గ్రామస్తులు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. భీమవరం, గండ్లూరు గ్రామాలను పురపాలక సంఘంలో విలీనం చేసే ప్రక్రియను ఉపసంహరించుకోవాలన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు,తక్షణమే విలీన ప్రక్రియను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.గ్రామంలో అందరూ వ్యవసాయ కూలీ పనుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నామని,వ్యవసాయ భూమి లేని నిరు పేదలము,కూలి పనులే జీవనాధారం అని తెలిపారు.ఖరీఫ్,రబీ పంటల కాలంలో మాత్రమే కూలి పనులు ఉంటాయని, దాదాపు 1500 మంది దాకా సీజన్ అయిన తర్వాత ఫిబ్రవరి నెల నుంచి జూన్ నెల వరకు పనులు లేని కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించడం జరుగుతుందని గ్రామస్తులు పనులు లేని కాలంలో మరొక చోటికి వలస పోకుండా గ్రామంలోనే వుంటూ జీవనోపాధిని పొందుతున్నామన్నారు.

గత కొద్ది రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసి, భీమవరం, గండ్లూరు గ్రామపంచాయతీలను సత్తెనపల్లి పురపాలక సంఘంలో విలీనం చేసే అంశంపై గ్రామసభ ఏర్పాటు చేశారన్నారు.గ్రామసభ జరిగిన సమయంలో తామంతా హాజరై తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలియజేశామన్నారు.
అయినప్పటికీ
మాఅభ్యంతరాలను పరిగణలోనికి తీసుకోకుండా, పంచాయతీ కార్యదర్శి వారికి నచ్చిన విధంగా, గ్రామస్తులంతా ఆమోదం తెలిపినట్లుగా మున్సిపాలిటీకి పంపించారని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
భీమవరం, గండ్లూరు గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేసే విషయము ఉపసంహరించుకోవాలని, లేదంటే తమ జీవనోపాధి కోల్పోయి,తమ కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోయారు.
మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలి పనులు చేసే పరిస్థితులు ఉండవన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో చెల్లించాల్సిన ఇంటి పన్నులు చెల్లించుకోలేని పరిస్థితి ఏర్పడి పన్నుల భారం తమకు బారమవుతుందని, తమ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసినట్లయితే తమ గ్రామాల నుండి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగి, పనులు చేసుకోవాల్సి ఉంటుందని, దీనివల్ల డబ్బు,సమయం వృధా అవుతాయని, తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భీమవరం, గండ్లూరు గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కానట్లయితే,తమ గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే పనులు సులువుగా పూర్తి చేసుకోగలుగుతామని, తక్షణమే అధికారులు స్పందించి, గ్రామస్తుల అభిప్రాయం మేరకు భీమవరం, గండ్లూరు గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయకుండా, విలీన కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకి ,జిల్లా గ్రామపంచాయతీ అధికారికి,రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కి, మున్సిపల్ కమిషనర్ కు, సత్తనపల్లి మండల ప్రజా పరిషత్ అధికారికి, ,వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలియజేశారు....

# ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాలను విడుదల చేయాలి



విజయవాడ: (లక్ష్యం న్యూస్):
ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనాలను వెంటనే విడుదల చేయాలని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ డిమాండ్ చేశారు. వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద వైయస్‌ఆర్‌సీపీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్‌కు వైయస్‌ఆర్‌సీపీ పీఏసీ సభ్యుడు, రాష్ట్ర మైనారిటీ విభాగం వర్కింగ్ అధ్యక్షులు హాఫీజ్ ఖాన్, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు వీ. ఖాదర్ బాషా, ఎమ్మెల్సీ రూహుల్లా, ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మస్తాన్, స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ..గతంలో చంద్రబాబు 2014- 2019 మధ్య ఇమామ్, మౌజమ్‌లకు మోసం చేశారని విమర్శించారు. 2019లో వైయస్ జగన్ అధికారంలోకి వచ్చాక..వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఇమామ్, మౌజమ్‌లకు నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేల గౌరవ వేతనం ఇచ్చిందన్నారు. మైనారిటీల సంక్షేమానికి వైయస్ జగన్ పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. 2024 మార్చి నెల వరకు గౌరవ వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత ఈ గౌరవ వేతనం ఇక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.83 కోట్లు గౌరవ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, టిడిపి మైనారిటీలకు ఎన్నికల మానిఫెస్టోలో చేసిన వాగ్దానాలను పూర్తిగా అమలు చేయాలని హాఫీజ్ ఖాన్ డిమాండ్ చేశారు.

# ‘అన్నదాత పోరు’ డైవర్షన్ కే కూటమి

## ‘సూపర్ సిక్స్’ విజయోత్సవం



**తాడేపల్లి:(లక్ష్యం న్యూస్):**
రాష్ట్రంలో రైతులకు కనీసం ఎరువులు కూడా ఇవ్వలేని ఈ అసమర్థ కూటమి ప్రభుత్వం, సూపర్ సిక్స్ హామీలపై విజయోత్సవాలు చేసుకోవాలనుకోవడం సిగ్గుచేటని వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎరువుల కొరతతో అల్లాడుతున్న రైతాంగానికి అండగ వైయస్‌ఆర్‌సీపీ అన్నదాత పోరు కార్యక్రమాన్ని చేపట్టడంతో, దానిని డైవర్ట్ చేయడానికే సూపర్ సిక్స్ విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా అని నిలదీశారు. ఇంకా ఆయనేమన్నారంటే...రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధిలేని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీయడానికి వైయస్‌ఆర్‌సీపీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమన్ని నిర్వహిస్తున్నాం. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై గళమెత్తుతున్నాం. రైతులకు అండగా వైయస్‌ఆర్‌సీపీ నిలుస్తోంది. అన్నదాత పోరు కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొంటుందనే భయంతోనే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ఓ పనికిమాలిన కార్యక్రమానికి సిద్దమైంది. సూపర్ సిక్స్‌లో అతి చిన్న హామీ అయిన మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లనే సక్రమంగా అమలు చేయలేని కూటమి ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది. ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

**రైతు సమస్యల పట్ల ప్రభుత్వానికి బాధ్యత లేదు**

రైతుల కష్టాలని పరిష్కరించాలన్న కనీస బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదు. గతేడాది పండించిన పంటలకే మద్దతు ధరలు దొరక్క రైతులు ఇబ్బంది పడుతుంటే మళ్లీ ఈ ఏడాది సాగు ప్రారంభిస్తున్న రైతుల నెత్తిన యూరియా కొరత రూపంలో మరో పిడుగు పడింది. సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉంది. గత ఐదేళ్ల వైయస్ జగన్ పాలనలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనం నుంచి విక్రయం ద్వారా అడుగడుగునా అండగా నిలబడితే, నేడు కూటమి 15 నెలల పాలనలోనే రైతు వ్యతిరేక ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా వ్యవసాయం దండగే అనే విధంగా పాలన చేస్తున్నాడు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం దాకా రైతులు క్యూ లైన్లలో నిలబడినా ఒక బస్తా యూరియా కూడా దొరకడం లేదు. యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న రైతులపై సీఎం చంద్రబాబు పార్టీల ముద్ర వేయడం దుర్మార్గం. రైతులకు పార్టీ ముద్ర వేయడం ద్వారా యూరియా కొరత లేదని చంద్రబాబు చెప్పాలనుకుంటున్నారు. బెదిరించి ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కాలని ప్రయత్నం చేయడం ఆయన అసమర్థతకు నిదర్శనం. ప్రతిపక్ష వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే కూటమి నాయకులు ఓర్వలేకపోతున్నారు. యూరియా కోసం క్యూ లైన్లలో నిలబడిన రైతులను వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అవహేళనగా మాట్లాడుతున్నాడు.

**రైతన్నకు అండగా వైయస్‌ఆర్‌సీపీ**

సమస్యలపై రైతుల పక్షాన అండగా నిలిచేందుకు ‘అన్నదాత పోరు’ పేరుతో వైయస్‌ఆర్‌సీపీ ఉద్యమానికి సిద్ధమైంది. ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీవో కార్యాలయాల వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీలు నిర్వహించిన అనంతరం అధికారులకు రైతుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి నిజాయితీగా పరిష్కరించాల్సిందిపోయి దాన్ని డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరతీస్తోంది. ఈనెల 10న అనంతపురంలో సూపర్ సిక్స్- సూపర్ సక్సెస్ పేరుతో విజయోత్సవ సభ నిర్వహించాలని చూడటం సిగ్గుచేటు. గత వైయస్‌ఆర్‌సీపీ హయాంలో ఎక్కడా ఆర్బీకే సెంటర్ల ముందు క్యూలైన్లు కనిపించిన ఫొటో ఒక్కటైనా చూపించాలి. ఆర్బీకే సెంటర్ల ద్వారా ముందుగానే పంటలకు సంబంధించి సమగ్ర వివరాలు తెప్పించి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేయడం జరిగింది. కానీ నేడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. ఈ క్రాపింగ్ తూతూమంత్రంగా చేస్తున్నారు. ఉచిత పంటల బీమాను ఎత్తేశారు. రాష్ట్రంలో ఆక్వా రంగం కుప్పకూలిపోయింది. ఆక్వా రైతులు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారు. గతంలోనూ రైతు రుణమాఫీ పేరుతో రైతులను చంద్రబాబు దారుణంగా మోసం చేశాడు. రైతులకు చేసిన సాయంపై కూటమి ప్రభుత్వంతో ఎక్కడైనా చర్చకు సిద్ధం. కనీసం కట్ట యూరియా కూడా అందించలేని దుస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉండి కూడా ఏదో చేసినట్టు ప్రజలను భ్రమింపజేయాలనే ఉద్దేశంతో సంబరాల పేరుతో ప్రజాధనం వృథా చేస్తున్నారు

## ఎంఏఎం కళాశాలలో ఘనంగా

# అంతర్జాతీయ ఫిజియోథెరపీ డే సెలబ్రేషన్స్





**నరసరావుపేట సెప్టెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
ఫిజియోథెరపీ డే సెలబ్రేషన్స్ కి ఎంఏఎం కళాశాల చైర్మన్ శ్రీ రామ శేషగిరి రావు డైరెక్టర్ దరువురి శ్రావ్య పృథ్వీ రాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి వరల్డ్ ఫిజియో డే సెలబ్రేషన్స్లో పాల్గొనడం జరిగింది. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ఫిజియోథెరపీ అంటే పెయిన్ మేనేజ్మెంట్ ఫిజియోథెరపీ అనేది స్పోర్ట్స్ ఆడుతున్నప్పుడు కానివ్వండి లేదా ఏదైనా సర్జరీ తర్వాత కానివ్వండి లేదంటే వయసు రిత్యా వచ్చేసేటువంటి పెయిన్ గాని వీటన్నింటిని కూడా ఫిజియోథెరపీ చేయించుకొని ఈ పెయిన్ రిలీఫ్ పొందటానికి అవకాశం ఉందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృధ్విరాజ్ మాట్లాడుతూ ఈ ఫిజియోథెరపీ కోర్స్ ఫిజియోథెరపీ చేసిన వాళ్ళు ఎవరైతే ఉన్నారో వారికి స్థానిక, జాతీయ అంతర్జాతీయ అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని కాబట్టి ప్రతి స్టూడెంట్ కూడా సబ్జెక్టు పట్ల అదేవిధంగా ప్రాక్టికల్ పట్లు కూడా మంచి నాలెడ్జి గనుక పొందినట్లయితే ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడం చాలా ఈజీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ స్టాఫ్ అండ్ ప్రిన్సిపాల్ తో పాటుగా బీఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ మాచినేని ప్రసాద్ రావు, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు లా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కందుల వీర బ్రహ్మం, బీఈడీ ప్రిన్సిపల్ రవీంద్ర, ఇతర స్టాఫ్ పాల్గొనడం జరిగింది.


# ప్రత్తిపాటి ఆదేశాలతో కదిలిన అధికారులు.

**చిలకలూరిపేట సెప్టెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**



మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో 29వ వార్డులోని బిస్మిల్లా బజార్ లో చెట్లు ఎక్కువగా పెరిగి పాములు, తేళ్లు, పురుగులు తిరుగుతున్నాయని స్థానిక ప్రజలు శాసనసభ్యుని దృష్టికి తీసుకొని రాగా, శాసనసభ్యుని ఆదేశాలతో అక్కడ ప్రొక్లైన్ తో శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్టర్ఇన్చార్జి షేక్ కరీముల్లా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ,29వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ కరీముల్లా, సెక్రటరీ కాలేశా,బూత్ కన్వీనర్ చంద్ర, జున్ను,బుడె,షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**నరసరావుపేట సెప్టెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్, పై కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి సుఖవ్యాధులు మరియు హెచ్ఐవి,ఎయిడ్స్, పై అవగాహన కార్యక్రమం నరసరావుపేట లోని చంద్రబాబునాయుడు కాలనీ నందు నివసిస్తున్న ప్రజలకి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్ పద్మ గారు,మరియు ఆశా వర్కర్స్ మరియు హాండ్స్ అఫ్ కంపాషన్ సిబ్బంది పాల్గొనటం జరిగింది.అలాగే ఉప హెల్త్ సెంటర్స్ లో ఐ ఇ సి పోస్టర్స్ అట్టించారు .కరపత్రాలు తీసుకోని గడప గడప కి వెళ్ళి ప్రజలని కలసి వారిలో హెచ్ఐవి,ఎయిడ్స్, పై అవగాహనా కల్పించారు , హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి, మూఢ నమ్మకాలు, హెచ్ఐవి,ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు . ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చని చెప్పటం జరిగింది. ఆలాగే బస్టాండ్ ఏరియా ,చిత్రాలయ సెంటర్ ,లక్ష్మి నగర్ ,చీకటి కాలనీ నందు కూడా ఈ కార్యక్రమము జరిగింది ఔట్రీచ్వర్కర్స్ మేరీ,శివరాజు ,మీరా ,ఫాతిమా ,హామీదూన్ ,రజని ,ప్రసన్న ,శాహన్న బాజీ,మణి ,శ్రీను ,జ్యోతి పాల్గొనటం జరిగింది.





నందిగామ పట్టణం :
స్థానిక 14వ వార్డులోని పైపులైను మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాల ప్రసాద్ పాల్గొన్నారు.

భారత్ పై అమెరికా ఆంక్షలను

# సమర్థించిన జెలెన్ స్కీ



**(ఉక్రెయిన్‌నుంచి):** ఇండియా పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ లు విధించడం సమంజసమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా ఊతమిస్తున్న దేశాలపై పన్నులు విధించాల్సిందేనని ఆయన అన్నారు. ఓవైపు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ పై యుద్ధం ఆపేయాలంటూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్ స్కీ కు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుండగా జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఈ మేరకు జెలెన్‌స్కీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఉక్రెయిన్ లో విధ్వంసం సృష్టిస్తున్న రష్యాతో వ్యాపార లావాదేవీలు జరపడం అన్యాయమని ఆరోపించారు. చమురు అమ్మకాల ద్వారా అందుతున్న డాలర్లను రష్యా తమపై దాడులకు వెచ్చిస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలో రష్యాతో వ్యాపారం చేయడమంటే ఉక్రెయిన్ పై దాడులకు పరోక్షంగా మద్దతు ఇవ్వడమేనని విమర్శించారు. అలాంటి దేశాలపై పన్నులు విధించడంలో తప్పేమీ లేదని ఆయన పేర్కొన్నారు.ఉక్రెయిన్-రష్యా యుద్ధం ఆపేందుకు భారత్ కూడా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా భారత ప్రధాని మోదీ అటు పుతిన్, ఇటు జెలెన్ స్కీతో చర్చలు జరుపుతున్నారు. గత నెలలో పుతిన్ తో భేటీకి ముందు జెలెన్ స్కీతో మోదీ ఫోన్ లో మాట్లాడారు. పుతిన్ తో భేటీ తర్వాత.. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారం అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ ట్వీట్ చేశారు.

ఎమ్మిగనూరు ఆసుపత్రిలో

# కనీస సౌకర్యాలు కరువు



**కర్నూలు జిల్లా: (లక్ష్యం న్యూస్):**

ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక మండిపడ్డారు. సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. సోమవారం ఆమె ఆసుపత్రిని సందర్శించి, అక్కడి పరిస్థితులను రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్పిటల్లో వసతులను, మెడిసిన్ స్టాకును చిన్నపిల్లల వార్డులను జనరల్ వార్డులను,స్కానింగ్ సెంటర్ ను,ల్యాబ్ లను, ఆపరేషన్ థియేటర్లను, కాన్పు వార్డులను పరివేక్షించారు. బుట్టా రేణుక మాట్లాడుతూ.. హాస్పిటల్లో కనీస సౌకర్యాలు కూడా లేవు, చిన్న పిల్లలకు సంబంధించి డాక్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు దాదాపు రోజుకు 200 మంది చిన్న పిల్లలు జ్వరాలతో హాస్పిటల్ కి వస్తున్నారు కానీ సూపర్ డెంట్ తో పాటు ఇంకొక డాక్టర్ మాత్రమే ఉన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం స్టాఫ్ ను ఇవ్వాలని,ల్యాబ్ లో సంబంధించిన కిట్లు సరిగా లేక టెస్టులు చేసి రిజల్ట్ కొరకు 5 రోజులు వేచి ఉండాలని,100 పడకల హాస్పిటల్లో బెడ్స్,మంచాలు సరిగా లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని,ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ కు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాస్పిటల్ కి వస్తారని కనీస సౌకర్యాలు, భోజనాలు చేయడానికి సరైన వసతులు లేవు అని, వచ్చిన ప్రజలు ఓపి తీసుకోవాలంటే ఎండలోను వానలోను తప్పనిసరిగా నిలబడాలని వాటికి షెడ్లు నిర్మించాలని,హాస్పిటల్ చుట్టుపక్కల కాంపౌండ్ వాల్ లేక పందులు,కుక్కలు హాస్పిటల్ వెలుపులకి వస్తున్నాయని,హాస్పిటల్ చుట్టుపక్కల చెత్త చెదారులతో నిండి వచ్చిన ప్రజలకు ఇంకా రోగాలు వస్తాయని భయపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, కౌన్సిలర్ నీలకంఠ పట్టణ జనరల్ సెక్రటరీ అల్తాఫ్, చేనేత మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ మధుబాబు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్,ఎమ్మిగనూరు మండలం యూత్ అధ్యక్షులు బసిరెడ్డి, 5 వ వార్డ్ ఇబ్రహీం, స్టూడెంట్ వింగ్ సోమశేఖర్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ మంజునాథ్, తిమ్మాపురం బజారి, కడవెళ్ల ఉరుకుందు,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాందు బాషా, సోషల్ మీడియా ఆసిఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సిబ్బందిపై చేయి చేసుకున్న

ఎమ్మెల్యే బుడ్డాపై చర్యలేవి పవన్?




**నంద్యాల జిల్లా:(లక్ష్యం న్యూస్):** అటవీ సిబ్బందిపై చేయి చేసుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని వైయస్ఆర్‌సీపీ నేత, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సోమవారం నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడిన శిల్పా..వేల పుస్తకాలు చదివానని గొప్పలు చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై సెటైర్లు విసిరారు. అటవీ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ తన శాఖలో పనిచేస్తున్న దళిత, గిరిజన,మైనారిటీ ఉద్యోగులపై శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి తప్ప తాగి అచ్చోచ్చిన ఆంబోతుల దాడికి దిగితే కనీసం ఆ దాడిని ఖండించిన పాపాన కూడా పవన్ కళ్యాణ్ పోలేదని మండిపడ్డారు. గత నెల శ్రీశైలం సమీపంలోని శిఖరం వద్ద అటవీ సిబ్బందిపై చేయి చేసుకున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని శిల్పా చక్రపాణి రెడ్డి డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఒక పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేని అసమర్థత స్థితిలో ఉందన్నారు. చంద్రబాబు నాయుడు పిట్టలదొర మాటల గారెడిలా మాట్లాడుతున్నారని ప్రజలు అన్నింటిని గమనిస్తూ కూటమిని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని జ్యోష్యం చెప్పారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3000 భృతి ఇస్తామని మాట చెప్పి మరిచారని ఎద్దేవా చేశారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన

# వైసీపీ నేతలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు



- డీకేటీ భూములపై వైసీపీ నాయకుల దౌర్జన్యం.. పొలానికి వస్తే మీ అంతు చూస్తామని బెదిరింపులు
- వారసత్వ భూమి వివాదం.. ఆన్‌లైన్‌లో అన్నదమ్ముల పేర్లతో అక్రమ రిజిస్ట్రేషన్
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
- ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు

**మంగళగిరి (లక్ష్యం న్యూస్):**

తిరుపతి జిల్లా ఏర్పేడు గ్రామానికి కె. వెంకటేశ్వరరావు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామంలో అనాధీన భూమి సర్వే నెం. 134/25, 0.98 సెంట్లు, 135/18లో 0.24 సెంట్లు భూమిని వైసీపీ నాయకులు కబ్జా చేశారు. అనాధీన భూములు, పోరంబోకు భూములు, బండిబాటలు, చెరువులు, కాలువలు, శ్మశానాలు అన్నీ ప్రభుత్వ ఆస్తులేనని కలెక్టర్, రెవెన్యూ అధికారులు పలుమార్లు స్పష్టంగా చెప్పినప్పటికీ కోట్లాదిరూపాయల విలువ చేసే ఈ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లకు గురవుతున్నాయి. కావునా వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని నేతలు ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.వైఎస్ఆర్ కడప జిల్లా అట్లూరు మండలం కొత్త నల్లాయపల్లె గ్రామానికి చెందిన యానదయ్య, ఈరయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాము ఇరువూరు గ్రామం సోమశిల ప్రాజెక్టు ముంపు ప్రాంత వాసులము. తమ గ్రామం ముంపునకు గురి అయినా తర్వాత అక్కడి నుంచి వచ్చి నల్లాయపల్లె గ్రామం నందు నివాసముంటున్నాం. నల్లాయపల్లె గ్రామ పొలం నందు సర్వే నెం. 41,42,43/2, 44రులలో 6మందికి భూమిని మంజూరు చేశారు. డీకేటీ పట్టాలు 1974,1979 సంవత్సరంలో మంజూరు చేశారు. అప్పటి నుండి ఆ భూముల్లో సాగు చేసుకుంటున్నాం. అయితే గత ప్రభుత్వంలో బద్వేలు ప్రాంతానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు మన్యం రవీంద్రారెడ్డి, ముసల్రెడ్డి, గాజులపల్లి కృష్ణారెడ్డిలు కలిసి దౌర్జన్యంగా తమ భూములను ఆక్రమించి ఫెన్సింగ్ వేసి జామాయిల్ చెట్లు నాటారు. మీరు పొలం దగ్గరికి వస్తే మీ అంతు చూస్తామని ఇండ్ల దగ్గరికి వచ్చి బెదిరించారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. తహసీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్ వైసీపీ నాయకులతో కుమ్మక్కై వారి పేర్లతో పట్టాలు సృష్టించి ఇబ్బంది పెడుతున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూములు తమకు ఇప్పించాలని కోరారు. కాకినాడ జిల్లా తుని మండలం టి. తిమ్మాపురం గ్రామానికి చెందిన పురుషోత్తం వెంకటలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ కుటుంబ పూర్వార్జిత భూములు తేటగుంట సమీపంలో సర్వే నెంబ. 893లో 4 ఎకరాలు కలిగి ఉన్నది. కానీ ఇప్పటి వరకు తమకు రావాల్సిన వాటా తాలూకు భూమి తనకు చెందలేదు. తమ తండ్రి బూపతి పూర్వార్జితం తేలుగుంట పరిసర ప్రాంతాల్లో చాలా భూమి కలిగియున్నారు. తమ తల్లిదండ్రులకు ఐదుగురు సంతానం. ఇద్దరు అన్నదమ్ములకు చెరో 12 ఎకరాలు, ఇద్దరు అక్కలకు చెరో 5 ఎకరాలు, తానకు 4 ఎకరాలు రావాల్సి ఉంది. అన్నదమ్ములు, అక్కలకు వారివారి వాటా భూములు పట్టాదారు పాస్‌బుక్స్ ద్వారా అందజేయబడినప్పటికీ తన 4 ఎకరాల భూమి మాత్రం ఇప్పటివరకు తనకు దక్కలేదు. తన వాటా భూమిని ఆన్లైన్‌లో పరిశీలించగా తన ఇద్దరు అన్నదమ్ములు కలిసి చెరో 2 ఎకరాలు చొప్పున తన 4 ఎకరాలను తమ పేర్లకు మార్చుకున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాలని అభ్యర్థించారు.శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కోవివారిపల్లి గ్రామానికి చెందిన కోవి రాధిక గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త కోవి రామ్మూర్తి 16-03-2023 మరణించారు. వారసత్వంగా పొందిన భూమి మొత్తం సర్వే నెం. 143/1లో 9.30 సెంట్లు, అలాగే తన అత్త కోవి లింగమ్మ పేరుతో ఉన్న భూమి కలిపి 7.38 సెంట్లు ఉంది. ప్రభుత్వం అసైన్డ్ మెంట్ పట్టా ప్రకారం సర్వే నెం. 143/1లో 3.80 సెంట్లు, అలాగే సర్వే నెం. 217/3లో 0.32 సెంట్లు కూడా ఉంది. 2003 సంవత్సరంలో కుటుంబ అవసరాల నిమిత్తం తన భర్త కేవలం 1.30 సెంట్లు మాత్రమే మన్నం మాలతీలతకు అమ్మినట్లు పత్రాలు ఉన్నాయి. అయితే ఇటీవల మాజీ వీ.ఆర్.ఓ. కోవి చెంచు కృష్ణ కుమార్తె మన్నం మాలతీలత, భర్త మన్నం యల్లమందరావు తో కలిసి ఆ 1.30 సెంట్ల ఒప్పందాన్ని మార్పులు చేసి 11.50 సెంట్లు వ్రాసి ఇచ్చినట్లుగా కుదింపు కొట్టి వేతలు జరిపి తప్పుడు పత్రాలు సృష్టించారు. అక్రమంగా తమ పొలం కాజేయాలని అగ్రిమెంట్ పేపరు మార్చివేశారు. తమ అత్త పొలం కూడా వారి పేర్లపై మార్చుకున్నారు. కావునా తమయందు దయవుంచి వారిపై చర్యలు తీసుకోని తమ పొలం తమకు ఇప్పించాలని కోరారు.తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ తాలూకు సర్వే నెం.133 -4రులో య.0.37 సెంట్లు, 133-5రులో య.83 1/2 సెంట్లు, 140-1రులో య.0.27 సెంట్లు, 142-1రులో య.0.59 సెంట్లు మొత్తం య.2.06 1/2 తమ పేరుతో రిజిస్ట్రేషన్ అయింది. సర్వే నెం.140-1రులో య.0.27 సెంట్లు య.0.21 సెంట్ల భూమి మాత్రమే ఆన్ లైన్ నమోదు అయింది. మిగిలిన య0.06 సెంట్లు భూమి తన పేరున ఆన్ లైన్ చేయలేదు. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు లేవు. కావునా నాయందు దయవుంచి తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం మడితాడు గ్రామానికి చెందిన కొమ్మ సిద్దమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమకు వారసత్వంగా సక్రమించిన పొలం సర్వే నెం.2251/3రు య.1.09 సెంట్లు, 2251/4రు య.1.23 సెంట్లు, 2252/2రు య.0.13 సెంట్లు, 2252/3రు0.6 సెంట్లు సక్రమించింది. దాదాపు 50 ఏళ్లుగా తమ తల్లిగారైన కొమ్మ చిన్నక్క వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. తమకు ఆ భూమికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకములు కూడా ఉన్నాయి. కానీ తమ పక్క గ్రామానికి చెందిన వేదిక వసంత భర్త రమణయ్య అనువారు ఫేక్ పత్రాలు సృష్టించుకోని ఆన్ లైన్ లో తమ పేర్లతో ఎక్కించుకున్నారు. దీనిపై కలెక్టర్ కి ఫిర్యాదు చేశాను. రెవెన్యూ అధికారులు తన పొలం పరిశీలన చేసి వేదిక వసంత అనువారు తప్పుడు పత్రాలు సృష్టించుకొని ఆక్రమంగా ఆన్ లైన్ చేసుకోవడం జరిగిందని నిర్ధారించి రాజంపేట సబ్ కలెక్టర్ కి ఆన్ లైన్ రద్దుచేయాలని నివేదిక పంపారు. కానీ ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వేదిక వసంత వారి కుటుంబ సభ్యులు తమపై దౌర్జన్యాలు చేస్తూ పొలం చుట్టువున్నటువంటి కంచెను కాల్చివేసి పొలం దగ్గరకు వచ్చారంటే చంపేస్తామని బెదిరిస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా


# వైయస్ఆర్‌సీపీ 'అన్నదాత పోరు'

**తాడేపల్లి (లక్ష్యం న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం (9వ తేదీన) రైతన్నకు బాసటగా వైయస్ఆర్‌సీపీ ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని చేపడుతోంది. వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రం లోని అన్ని ఆర్డీఓ కార్యాలయాల ముందు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, రైతుసంఘాలు శాంతియుత ఆందోళనలు నిర్వహించనున్నాయి. అనంతరం అధికారులకు వినతిపత్రాలను సమర్పిస్తారు. ఇప్పటికే రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా రైతాంగాన్ని పట్టి పీడిస్తోంది. బస్తా యూరియా కోసం గంటల తరబడి రైతులు ప్రైవేటు దుకాణాలు, ఆర్బీకేలు, పీఎసీఎస్‌ల ముందు వేచి ఉండాల్సిన దుస్థితి సర్వత్రా కనిపిస్తోంది. మరోవైపు కూటమి నేతల కనుసన్నల్లోనే యరియా పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్‌కు చేరుతోంది. నల్లబజార్‌లో రూ.200 అధికంగా చెల్లిస్తే తప్ప యూరియా లభించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని పురుగుమందులు కొనుగోలు చేస్తేనే ఎరువులు విక్రయిస్తామంటూ వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కృత్రిమంగా సృష్టించిన యూరియా కొరతను అడ్డం పెట్టుకుని కూటమి పార్టీలకు చెందిన పెద్దలే యూరియాను నల్లబజార్‌కు తరలిస్తూ, కోట్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్క యూరియా ద్వారానే దాదాపు రూ.200 కోట్ల మేరకు అక్రమంగా రైతుల నుంచి కాజేసేందుకు కుట్ర జరుగుతోందని ఇప్పటికే వైయస్ఆర్‌సీపీ తీవ్ర స్థాయిలో ఆరోపించింది. దీనికి రుజువుగా పలుచోట్ల యూరియా అక్రమంగా తరలిస్తుండటం, రైతులే దానిని పట్టుకుని పోలీసులకు అప్పగించినా కనీసం కారకులైన వారిపై ఎటువంటి చర్యలు లేవు. కృష్ణాజిల్లాలో పట్టుబడిన యూరియాను రాత్రికి రాత్రే పోలీస్ స్టేషన్‌లోనే మార్చేసిన ఘటనలు ఈ ప్రభుత్వ నిర్వాకాన్ని ఎత్తి చూపుతున్నాయి.

### ప్రభుత్వ కళ్ళు తెరిపించేలా 'అన్నదాత పోరు'

ప్రభుత్వం స్పందించి రైతాంగ డిమాండ్ లపై దిగి వచ్చేలా అన్నదాత పోరును రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి. టమాట, ఉల్లి, చీనీ, బొప్పాయితో పాటు రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలి. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో




మాదిరిగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి మార్కెట్‌లో పోటీ పెంచాలి. ప్రైవేటు వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ఒప్పించి రైతులకు అండగా నిలబడాలి. తదితర రైతాంగ డిమాండ్‌లపై బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో రైతు పోరును ముందకు తీసుకువెళుతున్నారు. ఇప్పటికే దీనిపై రైతుల్లో విస్తృతమైన అవగాహన కల్పించేందుకు ఈనెల 6న తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే 7వ తేదీన అన్ని నియోజకర్గ కేంద్రాల్లోనూ, 8న అన్ని మండల కేంద్రాల్లోనూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.

### రైతుల్ని బెదిరిస్తున్న చంద్రబాబు

యూరియా సమస్యతో రైతులు సతమతం అవుతుంటే సీఎం చంద్రబాబు స్పందించిన తీరు అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యమంత్రి ఈ సమస్యపై స్పందించిన తీరు, బెదిరిస్తూ మాట్లాడటం, సమస్యే లేదని చెప్పడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతగా క్యూలైన్లు ఉన్నా కూడా రైతుల్ని బెదిరించేలా మాట్లాడటంపై రైతులు మండిపడుతున్నారు. అసలు రాష్ట్రంలో సమస్యే లేదని దబాయించి మాట్లాడుతున్న వైనంపై సమస్య లేదని, వైయస్సార్ సీపీ సమస్య క్రియేట్ చేస్తోందన్నట్లు రైతు సమస్యలను కూడా రాజకీయం చేస్తున్న కూటమి సర్కార్‌పై రైతుల్లో తీవ్ర అసహనం కనిపిస్తోంది. మరోవైపు ఈ సీజన్‌లో కేవలం అరవై శాతం మాత్రమే పంటలు సాగవుతుంటే, ఇంతగా యూరియా కొరత ఎలా ఏర్పడిందనే దానిపై ప్రభుత్వంలోనే సరైన సమాధానం లేదు. సీజన్‌కు సంబంధించి ముందుగా పంటల సాగు, ఎరువుల అవసరంపై ఎందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోలేకపోయారు, ముందస్తుగా సమీక్షా సమావేశాలను నిర్వహించలేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి.

### వైయస్ఆర్‌సీపీ ఆందోళనలతో ప్రభుత్వంలో కలవరం

అన్నదాత పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ వైయస్ఆర్‌సీపీ ఆందోళనలకు సిద్ధం కావడంతో కూటమి సర్కార్‌లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే రైతుల విషయంలో ఇదొక విఫల ప్రభుత్వం, పాలన చేతగాని ప్రభుత్వంగా ప్రజల నుంచి ఈసడింపులు ఎదుర్కొంటోంది. గత అయిదేళ్ళ వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంతో రైతులు పోల్చి చూస్తున్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయడం, పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీని సకాలంలో అందించడం, సీజన్ ప్రారంభంలోనే అవసరమైన మేరకు ఆర్బీకేలు, పీఎసీఎస్‌ల ద్వారా ఎరువులను రైతు ముంగిట్లోనే అందుబాటులో ఉంచడం, రైతుభరోసా ద్వారా పెట్టుబడి సాయానిన్ని అందించడం ద్వారా అప్పుల పాలు కాకుండా రైతులకు అండగా నిలవడం, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన అన్ని రకాల పంటలకు మార్కెట్‌లో ధరలు లేని సమయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని కొనుగోలు చేయడం ఇలా అనేక అంశాల్లో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. తాజాగా ఉల్లి, మినుము, చీనీ, అరటి తదితర పంటలకు మార్కెట్‌లో రేటు లేని పరిస్థితుల్లో రైతులను పట్టించుకోకుండా వదిలేసిన కూటమి సర్కార్ నిర్వాకాన్ని రైతులు పోల్చి చూస్తున్నారు. వైయస్ఆర్‌సీపీతో కలిసి తమ ఆగ్రహాన్ని ఈ ప్రభుత్వానికి చూపించేందుక అన్నదాత పోరులో పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొనేందుకు సిద్ధమైంది.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 9-9-2025

## పాలనలో పూర్తిగా విఫలమైన

# చంద్రబాబు ప్రభుత్వం

తాడేపల్లి (లక్ష్యం న్యూస్):
పాలనలో పూర్తిగా విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, అవి ప్రజల్లో చర్చకు రాకుండా ఉండేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని వైయస్ఆర్‌సీపీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీ జే ఆర్ సుధాకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారించిన చంద్రబాబు... తమ అక్రమాలు బయటపడకుండా ఉండేందుకే లేని లిక్కర్ కేసును తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. వంద అక్రమ మద్యం కేసులు బనాయించినా, వందలాది మందిని అరెస్టు చేసినా.. వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్ఆర్‌సీపీ పోరాటం ఆగదని ఆయన హెచ్చిరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**లిక్కర్ కేసు చంద్రబాబు అత్యుత్తమ కుట్ర:**
సీఎం చంద్రబాబు లేని లిక్కర్ స్కామ్ లో అభూత కల్పనలతో ... వైయస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితులను, గత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన ఐఏఎస్ అధికారి ధనంజయ్ రెడ్డి, ఓస్డీ కృష్ణమోహన్ రెడ్డితో పాటు గోవిందప్పలను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ అరెస్టులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడు ఆడిస్తున్న ఓ కట్టుకథ. ఇది ఓ అక్రమ కేసు. కేసులు బనాయించి రాష్ట్రంలో ప్రజలను భయబ్రాంతులను చేసి.. ప్రభుత్వ వైఫల్యాల వైపు ప్రజలు, నాయకులు, ప్రతిపక్షాలు చూడకుండా డైవర్షన్ చేయడంతో చంద్రబాబు దిట్ట. జరగని స్కామ్ జరిగినట్లు చెప్పడంతో పాటు తనకు నచ్చని వారందరి పైనా కేసు నమోదు చేస్తున్నారు. కేసుకు సంబంధం లేని అమాయకులు, పోలీసులను గుడ్డిగా నమ్మనవారు, కేసు పూర్వాపరాలు తెలియని వాళ్లు, చంద్రబాబు, లోకేష్ ల కుట్ర కోణం తెలియని వాళ్లు వాళ్ల ఉచ్చులో పడుతున్నారు. గతంలో ఏంపీ ఎండీసీ ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి కూడా వీళ్ల ఉచ్చులో పడ్డారు. వీళ్ల బాగోతాలన్నింటినీ సోషల్ మీడియా బట్టబయలు చేస్తుంది.

**సిట్ దర్యాప్తును తప్పు పట్టిన కోర్టు**
మరోవైపు కోర్టులు సైతం ఫోన్ కాల్ లిస్టు ఆధారంగా ఎలా ఛార్జిషీట్ ఫైల్ చేస్తారని ప్రశ్నించింది. మద్యం కేసుకు సంబంధించి సెట్ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో కోర్టు 21 తప్పులు చూపించింది. సాంకేతక పరమైన, ధృవీకరించిన ఆధారం ఒక్కటీ లేదని ప్రశ్నించింది. సిట్ దర్యాప్తు పూర్తిగా లోపభూయిష్టంగా మారింది.
సిట్ అధికారులను నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. మాజీ ఐఏఎస్ ధనంజయ్ రెడ్డి, ఓఎస్టీ కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలను కస్టడీలోకి తీసుకుని, 90 రోజుల పాటు వాళ్లను జైల్లో నిర్భంధించిన తర్వాత కూడా సిట్ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందని నిరూపించగలిగారా ? ఎందుకు మీరు చంద్రబాబు నాయుడు జేబు సంస్థగా మారిపోయారు ? రాజకీయంగా విధానపరమైన, సాంప్రదాయ రాజకీయాలు చేయడానికి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో చంద్రబాబు నాయుడిని ఎదుర్కోవడానికి వైయస్ఆర్‌సీపీకి ఎలాంటి భయం లేదు, అందుకే కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు ద్వారా భయపెట్టాలని చూస్తోంది. అందుకు సిట్ ను వాడుకుంటోంది. చివరకు మా కుటుంబాల దగ్గరకు రావడం




ద్వారా మీరు ఘోరమైన తప్పిదం చేశారు.

**మద్యాన్ని ఏరులై పారించిన చంద్రబాబు:**
2014-19 మధ్య చంద్రబాబు హయాంలో తీసుకున్న మద్యం విధానాల వల్ల ఆ రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మద్యం ఏరులై పారింది. ఊరూరా బెల్టుషాపులు, పాన్ షాప్ లు, కిరాణాదుకాణాల్లోనూ మద్యం అమ్మకాలు సాగించిన రోజులవి. మీ హయంలో ఎక్కడిబడితే అక్కడే మద్యం అమ్మకాలు సాగించిన దుర్మార్గ పాలన మీది. దానిపైనే మా పోరాటం చేశాం. పాదయాత్రలో మా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మా పార్టీ అధికారంలోకి వస్తే విడదల వారీగా మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మాటమీదే నిలబడి అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్టుషాపులు రద్దు చేశాడు. ఊరూరా, వాడవాడలా మద్యం అమ్మకాలకు తెరలేపి పేదల రక్తాన్ని జలగల్లా పీల్చే విధానం చంద్రబాబుదైతే... మద్యం నియంత్రణకు చేపట్టిన మంచి సంస్కరణల్లో భాగంగా కేవలం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం అమ్మకాలు నిర్వహించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిది. మద్యం వినియోగాన్ని నియంత్రించడానికి అందుబాటులో ఉండే విధానాన్ని తగ్గించడంతో పాటు రేటు కూడా పెంచి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మద్యాన్ని అందని ద్రాక్షగా చేస్తే... చంద్రబాబు మాత్రం ఉపాధి అవకాశాలను, విద్యను, ఉద్యోగాలను అందని ద్రాక్షగా చేశాడు.
మద్యం అక్రమ కేసు కేవలం చౌకబారు రాజకీయ ఎత్తుగడ మాత్రమే. వైయస్ఆర్‌సీపీమద్యానికి సంబంధించి పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే అమ్మకాలు సాగించి వేల కోట్ల రూపాయాలు ప్రభుత్వానికి ఆదాయంగా తీసుకొచ్చిన చరిత్ర వైయస్ జగన్ మోహన్ రెడ్డిది అయితే 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మాత్రం గతంలో వలే పూర్తిగా బెల్టుషాపులు యదేచ్ఛగా తెరిచాడు. చివరకు పాన్ షాపుల్లోనే విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. చౌకబారు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. దాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎత్తిచూపడంతో భరించుకోలేక దాన్నుంచి తప్పించుకోవడానికి మీరు వేసిన కుప్పి గెంతే ఈ లిక్కర్ స్కామ్. వైయస్ఆర్‌సీపీ పాలనలో పారదర్శకంగా మద్యం అమ్మకాలుమద్యం కేసుపై కూటమి ప్రభుత్వం సిట్ నియమించే ముందు.. గత ప్రభుత్వంలో మద్యం స్కామ్ జరిగిందనుకుంటే... దానికి సంబంధించి రావాల్సిన ఆదాయం రాలేదు అనో, అక్రమంగా డిస్టలరీలకు పర్మిషన్ ఇచ్చారనో ఒక్కచోట కూడా చెప్పలేదు. కారణం ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని డిస్టలరీలకు అనుమతి ఇచ్చించే నారా చంద్రబాబునాయుడు, కాదంటే దీనిమీద చర్చకు సిద్ధమా ? ఒక్క మద్యం తయారీ డిస్టలరీకి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అనుమతి ఇవ్వలేదు. మరి స్కామ్ ఎక్కడ జరిగింది ? వైయస్ఆర్‌సీపీ నేతలకు ఈ మద్యం అమ్మకాల ద్వారా ఆదాయం వచ్చిందో చెప్పమని మేము చాలా కాలం నుంచి అడుగుతున్నాం. నిన్న కోర్టు సైతం ఇదే విషయాన్ని అడిగినా ఈ ప్రభుత్వానికి సిగ్గురాలేదు. సిట్ దాఖలు చేసిన ఛార్జిషీట్ లో లోపాలున్నాయని 21 అంశాలపై కోర్టు అడిగిన ప్రశ్నలకు మీరు ఎందుకు సమాధానం చెప్పరు? ప్రజలకు, న్యాయస్థానాలకు మీరు సమాధానం చెప్పాల్సిందే. పారిపాతే వదిలిపెట్టే ప్రసక్తే లేదు. సంబంధం లేనివారిని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న వారని అరెస్టు చేసి జైల్లో పెట్టి నీ అధికార జులుం ప్రదర్శించావు. ఇది చరిత్ర, మరలా ఇది తిరిగి నీ దగ్గరకు వస్తుందన్న విషయాన్ని రాసిపెట్టుకో చంద్రబాబూ. నువ్వూ, నీ కొడుకూ చేస్తున్న వికృత రాజకీయాలు సహేతుకం కాదు.

**బెయిల్ కోసం చంద్రబాబు పచ్చి అబద్దాలు**
చంద్రబాబు అదే జైల్లో ఉన్నప్పుడు నా పక్కన డ్రగ్స్ సేవించేవాళ్లు, మద్యం తాగేవాళ్లు ఉన్నారు వారి నుంచి రక్షణ కావాలి, బెయిల్ కావాలని కోరితే... ఆయన విజ్ఞప్తి మేరకు బ్యారక్ అంతా ఆయనకే కేటాయించారు. పక్క బ్యారక్ లో డెంగ్యూ తో చనిపోయారు, నాకూ వచ్చే ప్రమాదం ఉందని ఒకసారి, నా ఒళ్లంతా దద్దుర్లు, పుండ్లు ఉన్నాయి కాబట్టి బెయిల్ కావాలని మరోసారి, నాకు గుండెపోటు అని ఇంకోసారి అని రకరకాల జబ్బులున్నాయి నాకు బెయిల్ కావాలని అడిగారు. వారానికొక కొత్త జబ్బులు అనుకుని అన్నింటికీ ఒకటే మందు బెయిల్ కావాలని అడిగాడు. ఆ రోజు బెయిల్ కోసం చంద్రబాబు విపరీతమైన పన్నాగాలు పన్నాడు. అన్ని వ్యాధులున్నాయని, బెయిల్ తీసుకుని నేరుగా ఆసుపత్రికి వెళ్లాల్సిన చంద్రబాబు.. గంటల తరబడి ఊరేగింపుగా ఇంటికి వచ్చాడు.అన్ని జబ్బులుంటే అంతసేపు ఎలా కూర్చుకున్నాడంటే... కారణం ఆయన చెప్పిన జబ్బులన్నీ అబద్దాలే.

**ఇప్పుడు బెయిల్ రాకుండా అడ్డంకులు:**
లేని లిక్కర్ కేసులో ధనంజర్ రెడ్డినో, కృష్ణమోహన్ రెడ్డినో, చెవిరెడ్డి భాస్కరరెడ్డినో, మరొకరినో అరెస్టు చేసినంత మాత్రాన వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న యుద్ధాన్ని ఒక్క క్షణం ఆపలేవు, గుర్తుపెట్టుకో చంద్రబాబూ? రాష్ట్ర ప్రజల పట్ల వైయస్ జగన్ మోహన్ రెడ్డికున్న కమిట్ మెంటును ఆపడం మీ వల్ల కాదు.
బెయిల్ వస్తే విడుదల చేయడానికి మీరు చేసిన డ్రామాలు అందరూ గమనించారు. ఉదయం ఆరుగంటలకు బెయిల్ మంజూరు చేయడానికి రావాల్సిన సూపరింటెండెంట్ ను రాకుండా చాలా సేపు ఆపారు. ఈ లోగా మరలా హైకోర్టులో మోషన్ మూవ్ చేసి బెయిల్ ఆపాలని విశ్వప్రయత్నాలు చేశారు. ఒక రిటైర్డ్ ఐఏఎస్, మాజీ ముఖ్యమంత్రి ఓఎస్టీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. వారు కూడా పెద్ద వయస్సులో ఉన్నవారే.. మరి ఇది అన్యాయం అని ఎందుకు మీడియాలో చర్చలు సాగడం లేదు. చివరిగా నేను ఒక్కటే విషయాన్ని తెలియజేస్తున్నాను. సత్యమేవజయతే... కచ్చితంగా సత్యం గెలుస్తుంది. ధర్మం నిలబడుతుంది. న్యాయం గెలుస్తుందన్న దైర్యం మాకుందని టీ జే ఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు . వంద మద్యం కేసులు బనాయించినా... వందలాది మందిని అరెస్టు చేసినా ప్రజల కోసం వైయస్ వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్ఆర్‌సీపీ పోరాటం ఆగదన్న విషయం గుర్తుంచుకోవాలని చంద్రబాబుకి సవాల్ విసిరారు.

## పంజాబ్ కింగ్స్ పై

# క్రిస్ గేల్ వ్యాఖ్యలు ..




విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్, తన ఐపీఎల్ కెరీర్‌కు సంబంధించిన కొన్ని చేదు అనుభవాలను పంచుకుని సంచలనం సృష్టించాడు. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ తనను అవమానించిందని, సీనియర్ ఆటగాడిగా తనకు దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదని అన్నాడు . అప్పటి హెడ్ కోచ్ అనిల్ కుంబ్లే వైఖరి కూడా తనను బాధించిందని, అతడి ముందే కన్నీళ్లు పెట్టుకున్నానని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.క్రిస్ గేల్ మాట్లాడుతూ, "నా ఐపీఎల్ ప్రయాణం అనుకున్నదానికంటే ముందే ముగిసిపోవడానికి కారణం పంజాబ్ కింగ్స్ యాజమాన్యమే. వారు నన్ను చాలా అవమానించారు. లీగ్‌కు, ఫ్రాంచైజీకి ఎంతో విలువ తీసుకొచ్చిన నాకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదు. నా జీవితంలో మొదటిసారి తీవ్రమైన డిప్రెషన్‌కు గురైనట్లు భావించాను. డబ్బు, సంపద కంటే మానసిక ప్రశాంతతే ముఖ్యమని నాకు ఆ సమయంలో అర్థమైంది" అని తన బాధను పంచుకున్నాడు. ఆ పరిస్థితుల్లో జట్టుతో కొనసాగడం తన మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని భావించి, మధ్యలోనే ఎ ్ ద ొ ల గా ల ని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు.ఆ క్లిష్ట సమయంలో జరిగిన ఓ సంఘటనను గేల్ గుర్తుచేసుకున్నాడు. "టీ20 ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో, నేను బయోబబుల్‌లో చిక్కుక ుపోయినట్లు అనిపించింది. ఇక ఇక్కడ ఉంటే నన్ను నేను నాశనం చేసుకున్నట్లే అనిపించింది. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ తర్వాత ఇదే విషయాన్ని కోచ్ అనిల్ కుంబ్లేతో చెప్పాను" అని గేల్ వివరించాడు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో అప్పటి జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ మాత్రం తనకు పూర్తి మద్దతుగా నిలిచాడని గేల్ పేర్కొన్నాడు.క్రిస్ గేల్ ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన ఆటగాళ్లలో ఒకడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లకు ఆడిన తర్వాత అతను పంజాబ్ కింగ్స్‌లో చేరాడు. పంజాబ్ తరపున కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 142 మ్యాచ్‌లు ఆడి 4,965 పరుగులు సాధించాడు. ఇందులో ఆరు అద్భుతమైన సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అలాంటి దిగ్గజ ఆటగాడికి ఇలాంటి అనుభవం ఎదురవ్వడంపై అభిమానులు సైతం సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ప్రస్తుతం క్రికెట్ వ్యాఖ్యాతగానూ, వివిధ లీగ్‌లలో ఆడడం ద్వారా క్రిస్ గేల్ బిజీగా ఉన్నాడు.విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్, తన ఐపీఎల్ కెరీర్‌కు సంబంధించిన కొన్ని చేదు అనుభవాలను పంచుకుని సంచలనం సృష్టించాడు. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ తనను అవమానించిందని, సీనియర్ ఆటగాడిగా తనకు దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదని అన్నాడు . అప్పటి హెడ్ కోచ్ అనిల్ కుంబ్లే వైఖరి కూడా తనను బాధించిందని, అతడి ముందే కన్నీళ్లు పెట్టుకున్నానని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.క్రిస్ గేల్ మాట్లాడుతూ, "నా ఐపీఎల్ ప్రయాణం అనుకున్నదానికంటే ముందే ముగిసిపోవడానికి కారణం పంజాబ్ కింగ్స్ యాజమాన్యమే. వారు నన్ను చాలా అవమానించారు. లీగ్‌కు, ఫ్రాంచైజీకి ఎంతో విలువ తీసుకొచ్చిన నాకు కనీస గౌరవం కూడా ఇవ్వలేదు. నా జీవితంలో మొదటిసారి తీవ్రమైన డిప్రెషన్‌కు గురైనట్లు భావించాను. డబ్బు, సంపద కంటే మానసిక ప్రశాంతతే ముఖ్యమని నాకు ఆ సమయంలో అర్థమైంది" అని తన బాధను పంచుకున్నాడు. ఆ పరిస్థితుల్లో జట్టుతో కొనసాగడం తన మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని భావించి, మధ్యలోనే వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు.ఆ క్లిష్ట సమయంలో జరిగిన ఓ సంఘటనను గేల్ గుర్తుచేసుకున్నాడు. "టీ20 ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో, నేను బయోబబుల్‌లో చిక్కుకుపోయినట్లు అనిపించింది. ఇక ఇక్కడ ఉంటే నన్ను నేను నాశనం చేసుకున్నట్లే అనిపించింది. ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ తర్వాత ఇదే విషయాన్ని కోచ్ అనిల్ కుంబ్లేతో చెప్పాను" అని గేల్ వివరించాడు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో అప్పటి జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ మాత్రం తనకు పూర్తి మద్దతుగా నిలిచాడని గేల్ పేర్కొన్నాడు.క్రిస్ గేల్ ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన ఆటగాళ్లలో ఒకడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లకు ఆడిన తర్వాత అతను పంజాబ్ కింగ్స్‌లో చేరాడు. పంజాబ్ తరపున కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 142 మ్యాచ్‌లు ఆడి 4,965 పరుగులు సాధించాడు. ఇందులో ఆరు అద్భుతమైన సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అలాంటి దిగ్గజ ఆటగాడికి ఇలాంటి అనుభవం ఎదురవ్వడంపై అభిమానులు సైతం సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ప్రస్తుతం క్రికెట్ వ్యాఖ్యాతగానూ, వివిధ లీగ్‌లలో ఆడడం ద్వారా క్రిస్ గేల్ బిజీగా ఉన్నాడు.

## ఆధార్ ని

# అంగీకరించాల్సిందే..







(న్యూఢిల్లీ, నుంచి):
బిహార్‌లో ఎన్నికల కమిషన్ కొనసాగిస్తున్న ఎస్ఐఆర్ డ్రైవ్‌పై సుప్రీంకోర్టు ముఖ్య ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల జాబితాలో ఓటరుగా నమోదుకావడానికి 12వ నిర్దేశిత డాక్యుమెంట్‌గా ఆధార్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం. సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆధార్‌ను గుర్తించేందుకు ఈసీ అధికారులు నిరాకరిస్తున్నారంటూ రావడంపై అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది.ఆధార్‌ను విలువైన ఐడెంటిటీ ప్రూఫ్‌గా పరిగణించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఆధార్ ప్రామాణికత, వాస్తవికతను పరీక్షించే అధికారం అధికారులకే అప్పగిస్తున్నామని తెలిపింది. ఫీల్డ్ ఆఫీసర్లకు ఈ మేరకు వెంటనే ఆదేశాలివ్వాలని న్యాయమూర్తులు సూర్య కాంత్, జోయ్‌మాల్యా బాగ్చితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. పౌరసత్వం, వయస్సు నిర్ధారణ వంటి విషయాలలో ఆధార్‌ను కచ్చితమైన లేదా ఏకైక ఆధారంగా పరిగణించలేమని కూడా ధర్మాసనం పేర్కొంది. బిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆర్జేడీ తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ తన వాదనలు వినిపించారు. ఆధార్‌ను ఉద్దేశపూర్వకంగానే ఈసీఐ మినహాయిస్తోందన్నారు. 11 నోటిఫైడ్ డాక్యుమెంట్లను మినహా వేటినీ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అంగీకరించడం లేదని చెప్పారు.
ఆధార్ వంటి యూనివర్సల్ డాక్యుమెంట్‌ను నిరాకరిస్తే ఇంక్ల్యూజివ్ ఎక్సర్‌సైజ్ అనే మాటకు అర్థం ఏముంటుందని ప్రశ్నించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ, కేవలం 'ఆధార్' ఆధారంగానే ఓటర్ స్టేటస్‌ను నిర్ధారించాలని పిటిషన్ల అభిప్రాయమా అని ప్రశ్నించారు. దీనికి సిబల్ సమాధానమిస్తూ, తాను 2025 ఎన్నికల జాబితాలో ఉన్నానని, ఇంక ప్రూవ్ చేసుకోవడం అనే ప్రశ్న ఎలా తలెత్తుందని అన్నారు. బీఎల్ఓలు తన పౌరసత్వాన్ని నిర్ధారించలేరని పేర్కొన్నారు.కోర్టులో కమిషన్ చెబుతున్న దానికి, గ్రౌండ్ లెవెల్లో అధికారులకు ఇస్తున్న ఆదేశాలకు మధ్య గ్యాప్ కనిపిస్తోందని బెంచ్ అభిప్రాయపడింది. తాము ఆదేశాలిచ్చినప్పటికీ ఆధార్ అక్కరలేకుండా 11 డాక్యుమెంట్లనే ఎందుకు కాపీలో ప్రస్తావిస్తున్నారని నిలదీసింది. దానికి ఈసీఐ తరఫు న్యాయవాది రాకేష్ ద్వివేదీ సమాధానమిస్తూ, ఎక్కడైనా పొరపాటు జరిగిందేమో చూస్తానని, ఆధార్ అంగీకరించాలనే కోర్టు ఇచ్చిన గత ఆదేశాలను కమిషన్ పబ్లిష్ చేసిందని చెప్పారు

# ఆ సినిమా అంటే ఇష్టం..



టాలీవుడ్ జంటలలో శ్రీకాంత్ – ఊహ తప్పకుండా కనిపిస్తారు. శ్రీకాంత్ హీరోగా ఎదుగుతున్న రోజు లో . శివరంజని పేరుతో తమిళ .. మలయాళ సినిమాలు చేస్తూ వచ్చి, 'ఊహ' పేరుతో ఆమె తెలుగు లో కి పరిచయమయ్యారు. 'ఆమె' సినిమాతో ఆమె ప్రయాణం ఇక్కడ మొదలైంది. ఈ సినిమాతో మొదలైన పరిచయం .. ప్రేమగా మారడం .. పెళ్లి వరకూ వెళ్లడం జరిగింది. ఆ తరువాత కెమెరాకు దూరంగా ఉంటూ వచ్చిన ఊహ, తాజాగా 'మహా మ్యాక్స్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలను పంచుకున్నారు. "నేను ఇండస్ట్రీకి వచ్చే సమయానికి తెలుగులో వేరే శివరంజని ఉండటం వలన, ఈవీవీగారు నా పేరును 'ఊహ'గా మార్చారు. అప్పటికి నాకు తెలుగు సరిగ్గా రాకపోవడం వలన చాలా భయపడ్డాను. అయితే ఆరంభంలోనే 'ఆమె' సినిమాతో ఒక మంచి పాత్ర పడటం నా అదృష్టం అనిపించింది. 'ఆమె' సినిమాలో శ్రీకాంత్ .. నేను చేసిన ఫస్టు సీన్ .. పెళ్లి సీన్. ఆ తరువాత నిజంగానే మేము పెళ్లి చేసుకోవడం చిత్రంగా అనిపిస్తూ ఉంటుంది" అని అన్నారు. "శ్రీకాంత్ చేసిన సినిమాలలో 'తారకరాముడు' నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాలలో అది నా ఫేవరేట్ అని చెప్పొచ్చు. ఆ తరువాత 'ఖడ్గం' అని చెబుతాను. ఆయన సినిమాలలో నచ్చనిది కూడా ఉంది. కాకపోతే అదేమిటనేది చెప్పకూడదు. పెళ్లి తరువాత సినిమాలకి దూరంగా ఉండాలని ముందుగానే నిర్ణయించుకున్నాను. ఇక పిల్లల కెరియర్ విషయానికి వస్తే, తామేం చేయాలనే విషయంలో వాళ్లకి పూర్తి క్లారిటీ ఉంది" అని చెప్పారు

# 'తెలుసు కదా'..



రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా' స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తునారు . ఇందులో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. హీరోయిన్ రాశీ ఖన్నా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నారు'తెలుసు కదా' జర్నీ గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ...'కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరిచిపోలేని కథలు ఉంటాయి. 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలిసిన ప్రయాణం ఇది. ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన అద్భుతమైన టీంకి కృతజ్ఞతలు. మేం సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజుకోసం ఎదురుచూస్తున్నాను. ఇది మీకు ఒక గొప్ప రైడ్‌గా ఉంటుంది' అని పేర్కొంది. థమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన 'మల్లిక గంధా...' సాంగ్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. జ్ఞానశేఖర్ వి.ఎస్. ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్ కాగా జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 17న దీపావళి కానుకగా ప్రజల ముందుకు రాబోతోంది

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO